## పోడు భూముల సర్వే పారదర్శకంగా జరగాలి



16లో..

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 29, అక్టోబర్, 2022 | 16 పేజీలు

# క్రీడలపై నిర్లక్ష్యపు నీడ

- అందుబాటులోకి క్రీడా ప్రాంగణాలు
- అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

**క్రీడలు లేవు, క్రీడాకారులు లేరు**

2 లో..




ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్నట్లుగా, పల్లెల నుంచే దేశానికి పేరుతెచ్చే క్రీడాకారులు తయారు అవుతారనే నమ్మకంతో ఊరుకో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రతి పల్లె నుంచి అన్ని క్రీడల్లో ప్రతిభావంతులైనా క్రీడా కారులను తయారు చేసేందు క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. యుద్ధప్రతిపాదికన పనులు పూర్తి చేసి, క్రీడలు నిర్వహించేందుకు మైదానాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో పనులను వేగవంతం చేసింది. కానీ పాలకుల అలసత్వం,అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వం లక్ష్యానికి గండిపడింది. క్రీడా మైదానాలు లేక క్రీడల నిర్వహణ, క్రీడాకారులు లేకుండా పోయింది.

# ఇంటికి తిరిగొస్తూ అనంతలోకాలకు



- వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన కారు
- ఇద్దరు మహిళలతో సహా నలుగురు మృతి
- చిన్నారితో సహా ప్రాణాలతో బయటపడ్డ ముగ్గురు
- కేసముద్రంలో ఘటన



2 లో..



## తండ్రిని కత్తితో పొడిచిన తనయుడు



కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త : మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెంఇన పర్వేని ఓదెలును తన కుమారుడు అనిల్ కత్తితో పొడిచి పారిపోయాడు. గాయపడ్డ ఓదెలును భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

# పర్మిట్ రూం పేరుతో వైన్‌షాపుల ఇష్టారాజ్యం

- ఎక్సైజ్ నిబంధనలు బేఖాతరు
- బార్లను తలపిస్తున్న వైన్‌షాపులు
- వైన్స్‌ల ముందే సిట్టింగులు
- సంబంధమే లేదన్నట్లుగా సంబంధిత అధికారులు

2 లో..



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్ గ్రేటర్ వరంగల్ నగరంలో జనావాసాల మధ్య మెయిన్ రోడ్డు, ఆలయ, పాఠశాలల సమీపంలోనే విరివిగా మద్యం దుకాణాలు వెలిశాయి. నగరంలో పలుచోట్ల మెయిన్ రోడ్డుపైనే మద్యం

# ఆరోగ్య ఉపకేంద్రానికి ఆశాలే దిక్కు




2 లో..

**తూతూ మంత్రంగా వస్తున్న వైద్యులు**

దంతాలపల్లి, ప్రభాతవార్త ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పడు పరిష్కారం చేసే వైద్యులు సకాలంలో ప్రాథమిక వైద్యారోగ్య ఉపకేంద్రానికి రాకపోగా అనేక అవస్థలు పడుతున్నారు. ఈ సంఘటన మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యారోగ్య ఉపకేంద్రంలో ప్రతి రోజు చోటుచేసుకుంటున్నాయి. వివిధ రకాల రోగాలతో వైద్యం కోసం వస్తున్న ప్రజలకు ఉపకేంద్రంలో ఆశా కార్యకర్తలే దిక్కు అవుతున్నారని అనునిత్యం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు సకాలంలో ఉపకేంద్రానికి రాకుండా నిర్లక్ష్యం చూపుతున్నారు. దానికితోడు ఏఎన్ఎంలు కూడా రాకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# ఇంటికి తిరిగొస్తూ అనంతలోకాలకు



గూడూరు/కేసముద్రం, ప్రభాతవార్త

ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగివస్తూ మరో కొన్ని గంటల్లో తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన వారు ప్రమాదానికి గురయ్యారు. వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాద వశాత్తు రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయబావిలోకి దూసుకుపోవడంతో నీట మునిగిన నలుగురి ప్రాణాలు గాలిలో కలిసిపోగా అదృష్టవశాత్తు మరో ముగ్గురు మృత్యువు నుండి బయటపడ్డారు. కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన ఈ దుర్ఘటనలో భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని గోల్యాతండాకు చెందిన ఇద్దరు, మహబూబాబాద్ శివారు భవానీనగర్‌తండాకు చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన వారిలో ఉన్నారు. మృతి చెందిన వారిలో భార్యా భర్తలు, తల్లీ కొడుకులు ఉన్నారు. ఈ విశాద సంఘటనకు చెందిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలంలోని కాలనీతండాకు చెందిన గుగులోతు బిక్కు శుక్రవారం ఉదయం తన కారులో గోల్యాతండాకు చెందిన భార్యభర్తలు బానోతు భద్రు (39), బానోతు హచ్చాలి(35), వారి కూతురు మాలోతు సుమలత, రెండేళ్ల మనుమడు దీక్షిత్‌లను తీసుకొని వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్‌లో జరిగిన శుభకార్యానికి బయలు దేరారు. మార్గమధ్యంలోని మహబూబాబాద్‌లో కలిసిన భవానీనగర్‌తండాకు చెందిన తల్లీ కొడుకులు బానోతు లలిత (45), బానోతు సురేష్ (15)లు కూడా వీరి కారులోనే అన్నారం వెళ్లారు. అక్కడ శుభకార్యం ముగిసిన తర్వాత తిరిగి ఇంటికి బయలు దేరిన క్రమంలో మార్గమధ్యంలోని కేసముద్రం మండల కేంద్రంలోని మహబూబాబాద్ బైపాస్‌రోడ్డులో వెళుతుండగా కారు అదుపు తప్పి పక్కనే ఉన్న వ్యవసాయబావిలోకి దూసుకెళ్లింది. పక్ కనే మైదానంలో ఉన్న వివేకానంద విద్యాలయ విద్యార్థులు సిద్దు, రంజిత్‌లు ఈ ప్రమాదాన్ని గమనించి బావి వద్దకు పరుగెత్తుకెళ్లి కారులో ఉన్న వారిని రక్షించే ప్రయత్నం చేసారు. వారి ప్రయత్నం ఫలించి ముగ్గురిని కాపాడగలిగారు. కారు డ్రైవర్ భిక్కు, ముందు సీట్లోనే కూర్చున్న సుమలత ఆమె కుమారుడు రెండేళ్ల ధీక్షితలు విద్యార్థుల సహాయక చర్యలతో ప్రాణాలతో బయటపడ్డారు. ఈలోగా అక్కడికి చేరుకున్న పోలీసులు, స్థానికులు కూడా సహాయక చర్యలకు దిగారు. అప్పటికే కారు బావిలో మునిగిపోవడంతో పాటు చీకటి కూడా కావడంతో సెల్‌ఫోన్ లైట్లు, జెసిబి సహాయంతో సహాయకచర్యలు చేపట్టి కారును బావిలో నుండి బయటకు తీసారు. కాని నీట మునిగిన బానోతు భద్రు, బానోతు హచాలి, బానోతు లలిత, బానోతు సురేష్‌లు మృతిచెందారు. ఎస్ఐ రమేష్‌బాబు మృతుల వివరాలను వెల్లడించారు.

# తండ్రిని కత్తితో పొడిచిన తనయుడు

(మొదటి పేజీ తరువాయి..)

కాటారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మసాగర్ గ్రామానికి చెందిన ఓదెలు గత కొన్నేళ్లుగా భార్య లక్ష్మి, కుమారుడు అనిల్‌తో కలసి ఒడిపిలవంచ గ్రామంలో ఉంటున్నారు. ఓదెలుకు ఉన్న భూమిని తనకు పట్టా చేయించాలని కుమారుడు అనిల్ పలుమార్లు తండ్రిని కోరటంతో పాటు అమ్మి డబ్బులు ఇవ్వాలని గత కొంత కాలంగా ఒత్తిడి చేస్తున్నాడు. ఓదెలు భూమిని అమ్మకుండా డబ్బులు ఇవ్వటం లేదని కోపంతో గురువారం రాత్రి కత్తితో దాడి చేసి గాయపరిచాడు. బాధితుడు సోదరి పోశక్క పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.



# క్రీడలపై నిర్లక్ష్యపు నీడ

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో గ్రామాలో ఉన్న క్రీడా ప్రాంగణాలు అలంకారప్రాయంగా మిగిలాయి..జిల్లా వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలు పరిస్థితి ఈ విధంగానే ఉన్నాయి. మైదానాల్లో మాత్రం వరి ధాన్యం కుప్పులు పోవడం, కొన్ని గ్రామాల్లో అయితే పనుల నిర్మాణం చేపట్టకపోవడం పై అధికారులకు ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుంది. పనులు పూర్తి చేసుకొని క్రీడలకు నిర్వహించేందుకు అందుబాటులోకి వస్తే, ఎంతో మంది క్రీడాకారులు తయారు అవుతారు. కానీ అలాంటి చర్యలు తీసుకునేందుకు పాలకులు, అధికారులు ముందుకు రావడం లేదు. వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్, వ్యాయామం చేసుకునేందుకు బార్‌లు సైతం క్రీడాప్రాంగణాలు ఉపయోగపడుతాయి. పూర్తి అయిన వాటిలో ఇప్పటి వరకు ఎలాంటి క్రీడలు నిర్వహించకపోవడం,క్రీడాకారులను తయారు చేసేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రీడా ప్రాంగణాలు నిర్మాణాలు నిర్మించేందుకు ఈజీఎస్ నిధులు కావడంతో త్వరగతిన చేసిన పనులకు నిధులు రావనే బెంగతో ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదు. ఇప్పటికి చేసిన పనులు బిల్లుల రాకపోవడంతో అప్పుల పాలైయ్యామని పలువురు సర్పంచ్‌లు వాపోతున్నారు. అందుకే మిగితా క్రీడాప్రాంగణాలు చేసేందుకు ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపడంలేదు.ఇప్పటికైనా చేసిన పనులకు బిల్లులు మంజూరు చేసి, అసంపూర్తిగా మిగిలిన పనులు పూర్తి చేసి, క్రీడలు నిర్వహించి, క్రీడాకారులు తయారు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని యువకులు కోరుతున్నారు.

# పర్మిట్ రూం పేరుతో వైన్‌షాపుల ఇష్టారాజ్యం



(మొదటి పేజీ తరువాయి..)

దుకాణాలు వెలువడం వాటి ఎదుటే విచ్చలవిడిగా మందుబాబులు గంటల తరబడి వాహనాలు పార్కింగ్ చేసి మద్యం సేవించడం ద్వారా సామాన్య ప్రజలు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాగా ఇప్పటికే ఇరుకు రోడ్లతో నగర ప్రజలు నరకం చూస్తుంటే దీనికి తోడు జనావాసాల మధ్య వైన్స్ ఉండడం వల్ల వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల వైన్స్‌ల ఎదుట రోడ్లపైనే విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్నా పట్టించుకునే నాధుడే లేదు అంతేకాకుండా ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా తినుబండారాలను ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా రోడ్లపైనే క్యాంటీన్‌లను నడుపుకుంటూ మద్యం దుకాణాల యజమానులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గతంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వారికి సమయం లేక పట్టించుకోవడం లేదనే గుసగుసలు వినబడుతున్నాయి. ఒక వేళ అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల సంబంధిత అధికారులపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుంది. మద్యం షాపుల ఎదుట రోడ్లపైనే బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని పట్టించుకోకుండా ఆ పరిసర ప్రాంతాల్లోనే అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ మద్యం దుకాణాల యజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ, సంబంధిత అధికారులు మత్తు వదిలి నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న వైన్స్ దుకాణ యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ఆరోగ్య ఉపకేంద్రానికి ఆశాలే దిక్కు

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో వైద్యం కోసం తప్పని పరిస్థితులలో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లవలసిన దుస్థితి ఏర్పడుతుంది. ఒక ప్రక్క ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అనేక సౌకర్యాలు వైద్యశాఖ ద్వారా కల్పిస్తుంటే మరోప్రక్క వైద్యాధికారులు సకాలంలో ఉపకేంద్రానికి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి ఉపకేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతున్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి



చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో బాదిత కుటుంబానికి మాలమహానాడు నాయకులు శుక్రవారం బియ్యం పంపిణి చేశారు. టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తప్పెట రాజేందర్ తండ్రి తప్పెట సాంబయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాదు నర్సింగరావు ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకొని ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శింవారు.

అనంతరం తమవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, జిల్లా కార్యదర్శి కూనమల్ల కమలాకర్, డివిజన్ ఉపాధ్యక్షుడు కడగండ్ల అశోక్‌రావు, మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య, పల్నాటి జనార్దన్ తదితరులు ఉన్నారు.

# ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి : కలెక్టర్

కొత్తగూడెం, అక్టోబర్ 28 – ప్రభాతవార్త:

2015 సంవత్సరం కన్నా ముందు ఆధార్‌కార్డు తీసుకున్న వారు తప్పనిసరిగా నవీకరణ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. ఆధార్ అప్‌డేట్‌పై శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో... ప్రభుత్వ పథకానికైనా ఉద్యోగ ధరఖాస్తు, ప్రభుత్వ పథకాల అమలు, లబ్దిదారులు ఎంపిక, బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, కుల, ఆదాయ, స్థానికత తదితర ధృవీకరణ పత్రాలకు, స్థలాల రిజిస్ట్రేషన్లు, సిమ్ కార్డుకు, రేషన్ కార్డులకు, స్కాలర్‌షిప్‌ల కోసం ఇలా పౌర సేవలన్నింటికీ ఆధార్‌ఖ కార్డును తప్పనిసరి చేశారరని అన్నారు.

2015 కంటే ముందు ఆధార్ కారుడను పొందిన ప్రతీ ఒక్కరూ యూఐడీఏఐ ఆదేశాల మేరకు తగిన గుర్తింపు పత్రంతో స్థానికతను మరోసారి నవీకరించుకోవాలని కలెక్టర్ కోరారు. ఆధార్‌కార్డు ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పొందాలంటే ఆధార్‌కార్డు వివరాలు తప్పనిసరిగా పునరుద్ధరించుకోవాలని చెప్పారు. ఆధార్ నమోదు కేంద్రాల్లో కేటాయించిన రుసుముతో సేవలను పొందవచ్చని, ఈ మేరకు తగు చర్యలు చేపట్టాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయసారథిని కలెక్టర్ ఆదేశించారు.

# ఆర్టీసీ బస్సులో రూ.6.60 లక్షల గంజాయి స్వాధీనం

## - వివరాలు వెల్లడించిన సీఐ సత్యనారాయణ

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 28 – ప్రభాతవార్త:

కొత్తగూడెం బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు గురువారం పట్టుకోగా వాటికి సంబంధించిన వివరాలను పోలీసులకు వెల్లడించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు.

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లాకు చెందిన కోవాసి సన్ను, కోవాసి భుత్‌రాం, కోవాసి సాదే, కోవాసి సునీల్‌లు 16 గంజాయి దిమ్మెలు సుమారు 33 కేజీలు ఉంటాయి. వీటి విలువ రూ.6,60,000 ఉంటుంది. కరీంనగర్ ఏరియాలోని గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మాలని భద్రాచలం వరకు బస్సులో వచ్చి మరలా భద్రాచలం నుంచి కరీంనగర్ వరకు బస్సులో వెళ్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై షాహీన్ తన సిబ్బందితో కలిసి కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో పరిశీలించగా బయటపడినట్లు చెప్పారు.

పరకాల వార్త

# జాతీయస్థాయి నాటక పోటీలకు కెజిబివి విధ్యార్థినిలు

## అబినందించిన డిఈవో వాసంతి

మాముసూర్ అక్టోబర్28 ప్రభాతవార్త

ఈ నెల 27న హైద్రాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి నాటక పోటీలలో హన్మకొండ జిల్లాకు చెందిన కేజీవిబి ఐనవోలు విద్యార్థినిలు ఎం.వైష్ణవి, జి.అను, వై.నిఖిత, కె.సాయి సుస్మిత, బి.శ్రావ్యశ్రీ లు జిల్లా తరుపున పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రధమ స్థానం సాదించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. రాష్ట్రస్థాయి నాటిక పోటీలలో సురక్షిత అంతర్జాల వినియోగం ఎలక్ట్రానిక్ పరికరాలు సామాజి మాద్యమాలపై అవగామన అనే అంశంపై ప్రదర్శన ఇచ్చారు. గత నెలలో జిల్లాస్థాయి నాటక పోటీలలో ప్రధమ



స్థానం సాదించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో ఎస్సీఈఆర్డీ తెలంగాణ హైద్రాబాద్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జడ్జీల చేత ప్రశంశలు అందుకున్నారు. ఎస్.సి.ఆర్.టి డైరెక్టర్ శ్రీమతి రాధా రెడ్డి చేతుల మీదుగా ప్రశంశా పత్రాలు నగదు బహుమమతి అందుకున్నారు. ఈ విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అదికారిని శ్రీమతి డి.వాసంతి, అకాడమికన మానిటరింగ్ అధికారి ఎ.శ్రీనివాస్, జె.ఈ.డి కోఆర్డినేటర్ శ్రీమతి బి.జయ, పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీమతి సునీత లు విద్యార్థినిలను విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కేజీవిపి టీచర్లు శోభారాణి, సత్యవాణి లను అభినందించారు.

## తొలిమెట్టు కార్యక్రమంపై సమీక్ష సమావేశం

పర్వతగిరి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



విద్యార్థులలో అభ్యాసన సామార్ధ్యాలు మెరుగు పరచడానికి రాష్ట్ర విద్యాశాఖ అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమ అమలుపై మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇవో సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రతి పాఠ్యాంశానికి సంబంధించిన బోధన అభ్యాసన సామార్ధ్యాలను సాధించే విధంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టార్ ఎండి జలీల్, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్సి సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో వర్దన్నపేట నియోజకవర్గ నాయకులు

రాయపర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నికలో భాగంగా వర్దన్నపేట నియోజకవర్గ నాయకులు చౌటుప్పల్ మున్సిపాలిటి కేంద్రంలో బిజెపి అభ్యర్థి కొమిటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ఓటర్లను ప్రసన్నం చేయడానికి చేసుకోవడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న పనులను వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఓటర్లకు అర్థమయ్యేలా చెబుతూ రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు జడ సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేప కుట్రలు తెలంగాణలో సాగవు

### -బీజేపి చిల్లర రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెబుతారు

### -బీఆర్ఎస్ జిల్లా నాయకులు గందె కల్పన నవీన్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

కోట్ల రూపాయల నగదు, పదవులు, కాంట్రాక్టుల ఆశచూపి టీఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేను ప్రలోభపెట్టాలనే బీజేపి కుట్రను బట్టబయలు అవడం సిగ్గుచేటని ఓ ప్రకటనలో జిల్లా నాయకులు గందె కల్పన నవీన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వాన్ని అస్తిరపరిచే విధంగా టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపి కొనే కుట్ర చేసిందని, ఆ కుట్రను సీఎంకేసీఆర్ తిప్పికొట్టారని తెలంగాణ పై బీజేపి విషపన్నాగం పన్ని టీఆర్ఎస్ సర్కారును కూల్చేందుకు భారీ కుట్రకు తెరతీశారని తెలంగాణ ఎమ్మెల్యేలను కొనేందుకు పన్నాంగం పన్ని అడ్డంగా దొరికిపోయిన వీళ్ళపన్నాగాన్ని పసిగట్టిన నాయకులు సీఎం కేసీఆర్, తెలంగాణతో వైరం అంటే బీజేపికి అర్థమయ్యే ఉంటుందని కేసీఆర్ నాయకత్వంలో నాయకుల నుంచి కార్యకర్తల వరకు క్రమశిక్షణ కలిగిన ఎమ్మెల్యేలు తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నంతకాలం వారి ఆటలు సాగవని హెచ్చరించారు. మా నాయకుడిపై కుట్రలు చేస్తే ఒక్కో ఎమ్మెల్యే ఒక్కో కేసీఆర్ అవుతారని ప్రభుత్వాలను కూల్చడమే ఎజెండాగా బీజేపి తన వైఖరిని కొనసాగిస్తుందని స్వాములతో బేరాలు నడుపుతూ నీచ రాజకీయలతో ప్రజాస్వామ్య విలువలను బీజేపి నిర్వీర్యం చేస్తు అభివృద్ధిని మరిచి అరాచకాలకు తెరతీస్తుందని అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి కుట్ర రాజకీయాలు చేసే వాళ్లను ప్రజలు విశ్వసించరని ప్రజలకు సేవ చేసే వారెవరో, ప్రజలను మభ్యపెడుతున్న వారెవరో, ప్రజలను మభ్యపెడుతున్న వారెవరో ప్రజలు గ్రహిస్తున్నారని రానున్న మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అద్భుత విజయాన్ని సాధించబోతున్నాడని ఆయన తెలిపారు.



## లార్డ్ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన బెటాలియన్ అధికారులు

మాముసూర్ అక్టోబర్28 ప్రభాతవార్త



నాలుగవ బెటాలియన్ మాముసూర్ క్యాంప్ పోలీస్ అమరవీరుల వారోత్సవాల సంధర్బంగా భీమారంలోని లార్డ్ వృద్ధాశ్రమాన్ని శుక్రబారం నాలుగవ బెటాలియన్ అధికారులు సంధర్శించారు. ఈ ఆర్యక్రమానికి ముఖ్య అతిధిగా బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ పాల్గొని పండ్లు, దుప్పట్లు వితరణ చేసి అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ ఈ వృద్దాశ్రమానికి బెటాలియన్ ఎల్లప్పుడూ సహాయ సహాకారాలు అందిస్తుందని ఆశ్రమ నిర్వాహకులకు భరోస ఇచ్చారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సంధర్బంగా ప్రతి సంవత్సరం వివిద సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బెటాలియన్ మెడికల్ ఆఫీసర్ లతా సంఘి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన గులికలు ఔషదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటన కమాండెంట్ డి.నరేందరన రెడ్డి, పి.జయరామ్. ఆర్ఐ లు చంద్రన్న, రాజ్ కుమార్, ఆర్ఎస్సై అనిల్, బెటాలియన్ అదికారులు సిబ్బంది, అసోసియేషన్ సబ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్అండ్‌పీసీ ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ

కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:

సింగరేణి చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావు సూచనల మేరకు సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో ఎస్అండ్‌పీసీ సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్వోటు చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ వేణుమాధవ్ పాల్గొని హెల్మెట్ ఆవశ్యకతను వివరించారు. ప్రతీ ఒక్క ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం కాకుండా ఉంటామన్నారు. ఈనియర్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీరాజం, జమేదార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పివిలియస్ వేదిక నిర్మాణాన్ని పరిశీలించిన జీఎం పర్సనల్

కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్‌లోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో నూతనంగా నిర్మితమవుతున్న పివిలియస్ వేదిక నిర్మాణాన్ని జీఎం పర్సనల్ కే.బసవయ్య పరిశీలించారు. నూతనంగా నిర్మించే వేదికతో పాటు గ్యాలరీలు, క్రీడాకారులకు, ప్రేక్షకులకు ప్రదర్శనలు తిలకించేందుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ రాజశేఖర్, డీవైఎస్ఈ సివిల్ రవికుమార్, సీనియర్ పీవో గట్టుసేఆ్వమి, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పాస్‌నెట్ ఉన్నారు.

# బిజేపి వ్యతిరేఖ విధానాలను వ్యతిరేకించండి

## సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

హసన్‌పర్తి అక్టోబర్28 ప్రబాతవార్త

బిజేపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను వ్యతిరేకించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. మండలంలో కుసుక స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసి సిఐటియు విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు కేంద్రంలో బిజేపి ఎనిమిది సంవత్సరాల పాలనలో ప్రజలపై నిత్యవసర



ధరలు పెంచి అధిక బారాలు మోపిందని అన్నారు. 44కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు అనుకూలమైన నాలుగు చట్టాలను తీసుకు వచ్చిందని, ప్రభుత్వ రంగాల సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కారుచౌకగా అమ్మి ప్రజల నడ్డివిరుస్తుందని అగ్రహాం వ్యక్తం చశారు. బిజేపి స్వార్ధం కోసం 18వేల కోట్ల రూపాయలనకు అమ్ముడు పోయిన రాజగోపాల్‌ను మునుగోడు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వెయ్యికోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్ పుల్ల అశోక్, సభ్యులుగా కనక స్వామి, షబ్బీర్, సదాలక్ష్మి, చారి, స్వామి, తదితరులు ఎన్నికైయ్యారు.

# లంపి వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేయించాలి

***శాయంపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:*** పశువుల ఆరోగ్య సంరక్షణకు టీకాలను తప్పనిసరిగా వేయించాలని పశువైద్య అధికారి డాక్టర్ సునీల్ పేర్కొన్నారు. శాయంపేట మండల పరిధిలోని సాధనపల్లి గ్రామ సర్పంచ్ పోడమేకల మమత, ఎంపీటీసీ అజ్మీర ఉమా ఆధ్వర్యంలో పశువులకు లంపి చర్మవ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ మాట్లాడుతూ పశువుల ముద్దచర్మవ్యాధి నివారణ లంపిస్కిన్ నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం రైతులు పశువులపాకలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పశువులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కోరారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతులకు ఆర్థికంగా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పశువుల ప్రవర్తనలో మార్పులు గమనించినట్లయితే వెంటనే ప్రభుత్వ పశువైద్య అధికారులకు సమాచారం అందించాలని కోరారు. పశువైద్య



సిబ్బంది రమేష్‌బాబు, సారంగం, సందీప్, రమాదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మీ రక్షనే మా బాధ్యత

***, అక్టోబరు28, ప్రభాతవార్త:***



మండలంలోని పెద్దకొడెపాక పరకాల రహదారిపై శుక్రవారం రోజు శాయంపేట ఎస్ఐ వీరభద్రరావు వారి సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వారిని పరీక్షలు నిర్వహించి కేసునమోదు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ మా బాధ్యత అని అన్నారు. తాగి బండి నడపడం వల్ల మీ కుటుంబం రోడ్డున పడుతుందని, గమం చేరేవరకు జాగ్రత్తగా వెళ్లాలని, ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని తెలిపారు. తాగినవారిని వదిలేదని లేదని ఖచ్చితంగా వారిపై కేసునమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# దూరవిద్య పరీక్షలో ఏడుగురు డిబార్

***ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28, ప్రభాతవార్త:***

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో ఏడుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల జనగామ పరీక్షా కేంద్రంలో ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాస్తు పట్టుబడ్డారని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

# తొలిమెట్టు కార్యక్రమ నిర్వహణ

***ముస్తాబాద్, ప్రభాతవార్త :***



మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమ నిర్వహణ అమలు తీరుపై మండల నోడల్ అధికారి భూక్య విఠల్ నాయక్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు వల్ల విద్యార్థుల చదువులో మార్పుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవిధంగా అమలు పరచాలో క్షుణ్ణంగా వివరించి కార్యక్రమ నిర్వహణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ నోడల్ అధికారి రాధాకిషన్‌రావు, వివిధ ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు ఎంఆర్సీ సిబ ్బంది మల్లారపు శ్రీకాంత్‌రెడ్డి, తుమ్మ రాజేందర్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవలతో ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు పెరిగాయి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

***పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.***

మాతా, శిశు ఆరోగ్యం పట్ల తీసుకున్న జాగ్రత్తతో, మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవలు దృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు పెరిగాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.ప్రమోద్‌కుమార్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణను కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ డెలివరీలు చేయడం జరిగిందని, ఆగస్టు వరకు ప్రతి నెల సరాసరి 113 వరకు ప్రసవాలు చేస్తుండగా, సెప్టెంబర్‌లో 180, అక్టోబర్ నెల 28 వరకు 210 చేసినట్లు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే ఉద్దేశ్యంతో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించడం, దానికి తోడు వైద్య సిబ్బంది కృషి, సేవలు అందించడంతో ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకంతో ప్రజలె ఎక్కువగా వస్తున్నారని, ఇదే విధంగా భవిష్యత్‌లో నమ్మకమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు చూరగొనాలని, మాతా, శిశు



ఆరోగ్యంపై, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ తదితరులున్నారు

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలుప్రారంభం

***ముస్తాబాద్, ప్రభాతవార్త :***



మండలంలోని గూడెం, మోహినికుంట గ్రామాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు అధికారులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకొని రైతులు మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఐకెపి సిబ్బంది, హమాలీలు రైతులు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి శ్రేణులు

***ముస్తాబాద్, ప్రభాతవార్త :***

ముఖ్యమంత్రి కేసీఆర్, తెరాస ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీపై అసత్య ప్రచారాలు చేయడాన్ని ఖండిస్తూ కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశామని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్‌రెడ్డి తెలిపారు. బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని చూసి మునుగోడు ఎన్నికల్లో ప్రజలు బిజెపివైపు మెగ్గు చూపుతునా ్నరని ఓటమి హయంతో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెలేట్యలు కొనుగోలు నాటకానికి తెర తీసిందని ఆగ్రహించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి గెలవడం ఖాయమన్నారు. బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సొల్ల క్రాంతి, దళిత మోర్చా మండల అధ్యక్షుడు తిరుపతి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు జిల్లెల్ల మల్లేశం, బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కిట్టు, బిజెపి పట్టణ గోపి, జిల్లా నరేష్, పాల్గొన్నారు.




# భాజపా ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

***వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ పట్టణ,***



రూరల్ మండల బిజెపిశాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి మాట్లాడుతూ ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో తెరాస ఆడిన నాటకంలో మునుగోడులో బిజెపి గెలుపును ఆపడానికి తెరాస వాళ్ళే దొంగలుగా దొరికిపోయారన్నారు. ఇలా ప్రజలను మోసం చేస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని మోదీని బద్నాం చేస్తున్న తెరాస తీరుకు నిరసనగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ పిలుపు మేరకు వేములవాడ పట్టణ, రూరల్ మండల బిజెపి ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, ఓబిసి జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు బర్కం లక్ష్మి, ముప్పిడి శ్రీనివాస్, హనుమాండ్లు, పరమేష్, రమేష్, తిరుపతి, శేఖర్, రూరల్, పట్టణ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ, టీఆర్ఎస్ రోడ్డెక్కి నిరసన చేయడం సిగ్గుచేటు

**జిల్లా కాంగ్రేస్ ప్రధానకార్యదర్శి సంపత్‌గౌడ్**

***మానకొండూర్, ప్రభాతవార్త:***



కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు కొనసాగుతూ నాయకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేస్తూ రోడ్డెక్కి ధర్నా రాస్తారోకో చేయడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ జాతీయ ప్రధాన రహదారిపై మండల అధ్యక్షుడు రవీంద్రచారి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి నరేంద్రమోడీ, కేసీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. బీజేపీ టీఆర్ఎస్ పార్టీల నాయకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మునుగోడు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. దేశ రాష్ట్ర ప్రజలను మోసం చేసే బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల హామీలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు చలిగంటి సంపత్, పెంచాల రాజయ్య, గసిగంటి సంపత్, మ్రి ఓదెలు, గట్టు శ్రీధర్, అపరాజు శ్రీనివాస్, కొండ్ర సురేష్, రాపాక సుభాష్, మీసా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జోడో యాత్రలో నర్సంపేట కాంగ్రెస్ నాయకులు





నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం నర్సంపేట డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీతో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నక్తల్ నుంచి ప్రారంభమైన రాహుల్‌పాదయాత్ర శుక్రవారం నారాయణకేడ్ జిల్లాలో కొనసాగింది. ఈ పాదయాత్రలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ స్వయంగా రాహుల్‌గాంధీతో కలిసి నడిచారు. ఆమెతో పాటు మహిళానాయకురాలు మంతని సునిత, బంక సరళలు ఉన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్, గొర్రె నవీన్, నెక్కొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు గైలక్ష్మణ్‌లు పాల్గొన్నారు

# నర్సంపేట వార్త

## ఎంసిపిఐ పార్టీని బలోపేతం చేయాలి



దుగ్గొండి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన ఎంసిపిఐ పార్టీని భలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో శుక్రవారం మద్దికాయల ఓంకార్ 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి, భుక్తి, విముక్తి, నిరుపేదల కోసం నిరంతరం శ్రమించారన్నారు. ఓంకార్ ఆశయాలను కొనసాగించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ అసెంబ్లీలో నిత్యం ప్రజా సమస్యలపై నిరంతరం మాట్లాడే వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి రాజసాహెబ్, ఎండి. హుస్సేన్ పేరబోయిన ఐలోని, గీసపాక కొమురయ్య, చేరాలు, ఎండి లాల్ మహ్మద్, పకిడె చందర్‌రావు, ఎండి.యాకుబ్, లాసాని బాబురావు, మేర్గు ఐలు కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉసరవెల్లి రాజకీయం కేసిఆర్‌కే చెల్లు



నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన చేయమని టిఆర్ఎస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అవకాశం ఇస్తే ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై ఓటుకు నోటు వ్యవహారమని ఊసరవెల్లి రాజకీయం నడపడం సీఎం కేసిఆర్‌కే చెల్లుతుందని బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో 84మంది ఎమ్మెల్యేలు, 16మంది మంత్రులను ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటూ రాష్ట్ర పరిపాలనను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ నలుగురి ఎమ్మెల్యేలతో కొత్త డ్రామకు తెర తీశాడని ఆయన ఎద్దేవా చేశారు. ఈ డ్రామా కేసిఆర్ మరోసారి వంకర బుద్ధిని బయటపడేలా చేసిందని, ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దమ్ము ధైర్యం ఉంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాలును స్వీకరించి యాదాద్రి లక్ష్మినిర్సింహాస్వామి దేవాలయానికి రావాలని లేకుంటే తెలంగాణ ప్రజలకు క్షమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో మూడో తేదిన మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ అలియాస్ బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్దిచెప్పడంతో పాటు తరిమికొడుతారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లె రమేష్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజు, మామిండ్ల ఐలయ్య, యువ మోర్చ మండల అధ్యక్షుడు పరుపాటి సాయికిరణ్, పార్టీ సీనియర్ నాయకులు హేమ్‌సింగ్ రాజ్‌పురోహిత్, కొయ్యడ కుమారస్వామి, బిక్షపతి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామార్థ్యాలను పెంపొందించాలి



దుగ్గొండి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విద్యార్థుల సామార్థ్యాలను పెంపొందించాలని మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం ఎఫ్ఎన్ఎల్ తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల హాజరుశాతాన్ని పెంపొందించాలన్నారు. కృత్యాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులకు బోధించాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఆటపాటల ద్వారా బోధించాలన్నారు. విద్యార్థుల స్థాయికి వెళ్లి భోదించినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా నిరంతరం ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు కనకయ్య, పద్మశ్రీ, పెంచాల చంద్రమౌళి, స్వప్న, కర్నకంటి రాంమూర్తి, జన్ను శ్రీనివాస్; అనురూప, శ్రీధర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి



నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

రాళ్ల వానలు అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోవడం సిగ్గు చేటని అక్షరమే రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) నర్సంపేట డివిజన్ స్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షుడు సుదర్శన్ అధ్యక్షతన ఓంకార్ భవనోలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వ విధానాలు మార్కెట్ దోపిడి, మరో వైపు ప్రకృతి కన్నెర్రలతో రైతాంగం జీవితాలు అతలకుతలం తెలంగాణలో మారాయని ప్రభుత్వ యంత్రాంగం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న పాలకవర్గాలు రైతాంగం గురించి ఆలోచించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి రైతులకు తగిన నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగెల్లి కొమురయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంగతి మల్లికార్జున్, ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం, ఎంసిపిఐయు డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, గిశపాక కొమురయ్య, గాదగోని బాబు, కర్నే సాంబయ్య, పద్మ, రైతులు పాల్గొన్నారు.

## గీతాకార్మికుడికి చెక్కు అందజేత



దుగ్గొండి, అక్టోబర్ 28, ప్రపభాతవార్త

వెంకటాపురం గ్రామానికి చెందిన గుండెబోయిన రవిగౌడ్ ఇటీవల ప్రమాధవశాత్తు తాడిచెట్టు ఎక్కి పై నుండి కాలు జారి పడి గాయాలపాలయ్యాడు. శుక్రవారం వైద్య ఖర్చుల నిమిత్తం గౌడ జన హక్కుల పోరాట సమితి మొకుదెబ్బ ఆధ్వర్యంలో వెల్ఫర్ మండల అధికారి అనిల్‌ను మోకుదెబ్బ మండల అధ్యక్షుడు తడుక కొమురయ్య బాదితుడికి పదివేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతుల రమేష్, సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, కందుల శ్రీనివాస్, పొగాకు రమేష్, సమ్మయ్య, కక్కెర్ల సాంబయ్య, గుండెబోయిన సాంబయ్య, పొగాకు శ్రీనివాస్, కర్ణాకర్‌గౌడ్, దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సోలార్ దీపాల పంపిణి

నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా కరంటు పోయినా కూడా సోలార్తో వెలిగే లైట్లను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూరిపల్లి జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు కానుకగా 172 సోలార్ లైట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట, నెక్కొండ మండలాల నోడల్ ఆఫీసర్లు జడ్పిహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం యూ.సృజన్‌తేజా, ఎస్ఎంసి చైర్మన్ పరకాల వెంకటమల్లుల ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సూరిపల్లి గ్రామ సరనంపచ్ సింగారపు గీత భాస్కర్, ఎంపిటిసి మాదాటి శారధ, శ్రీను, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### క్రిములు కీటకాలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఖానాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఈ సీజనల్ వ్యాదులకు కారణమైన దోమలు, క్రిములు కకీటకాలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కీటక జనిత వ్యాదుల నియంత్రణ అధికారి డా.సిహెచ్ మధుసూధన్ అన్నారు. శుక్రవారం మంగళవారిపేట పరిధిలోని గుడితండాను సందర్శించి ఇటీవల అనారోగ్యంతో మరణించిన గుగులోతు బాలు కుటుంబాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఖానాపురంలోని ఎస్సీ కాలనీ సందర్శించి మురికి కుంటలు నీరు నిల్వ ఉండకుండా ఆయిల్ బాల్స్ వేయాలని మురికి గుంటలలో తిమో ఫాస్‌స్ప్రే చేయాలని కోరారు. సీజనల్ వ్యాదులు మలేరియా, డెంగ్యూ వ్యాదుల పట్ల జాగ్రత్తవహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అరుణ్కుమార్, మంగళవారిపేట వైద్యాధికారి డాక్టర్ రమేష్, సబ్ యూనిట్ ఆఫీసర్ నందా, వైద్య సిబ్బంది భాస్కర్, భద్రునాయక్, సునీత, వినోద, జ్యోతి, విజయరాణి, సుజాత, రజిత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అభ్యాసాన సామార్థ్యాల పెంపుపై దృష్టి సారించాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విద్యార్థుల్లో అభ్యాసన సామార్థ్యాలు పెరిగేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఎఫ్ఎల్ఎస్ నోడల్ అధికారిని కే.ఫ్లోరెన్స్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల తొలిమెట్టు కార్యక్రమంపై శుక్రవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీస విద్యాభివృద్ధి సాధించాలన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు తగు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచుతూ పాఠశాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు సరళ, పాపమ్మ, రవి, భద్రయ్య, రవీందర్‌రెడ్డి కొమురయ్య, ఇంద్రయ్య, మల్లయ్య, ంతాయపురెడ్డి, రవి, కట్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో డీఈగా సదానందం

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



నర్సంపేట విద్యుత్ శాఖ డివిజనల్ అధికారిగా సదానందం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ డిఇగా పనిచేసిన మృత్యుం జయరావు ఎన్‌పిడిసిఎల్ ప్రాజెక్టు ఎడిగా బదిలీ కాగా ఆయన స్థానంలో ఘన్‌పూర్ ఏడిగా విధులు నిర్వహిస్తున్న సదానందం డిఇగా ట్రాన్స్‌కో ఎస్ఇ మధుసుదన్‌రావు బాధ్యతలు చేపట్టారు.

# హాజరుకాని అధికారులపై మండల సభ ఆగ్రహం

### హాజరుకాని అధికారులపై చర్యలు

### ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య

*వెంకటాపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడంతో మండల సభ ఆగ్రహం వ్యక్తం చేసింది. మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ శ్రీనివాస్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా అధికారులు ఎవరు రాకపోవడంతో అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. అప్పటికే సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపట్ల నిరసన వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య హాజరయ్యారు. ఎజెండా ప్రకారం ఒక్కో శాఖ గురించి చర్చించాల్సి ఉండగా సంబంధిత అధికారులు రాకపోవడంతో ఎవరిని ప్రశ్నించాలో తెలియక ప్రజాప్రతినిధులు ఆగ్రహం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య మాట్లాడుతూ అధికారులు ప్రతి సమావేశానికి విధిగా హాజరుకావాలని అన్నారు. హాజరుకాని అధికారుల వివరాలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, బానోతు భాస్కర్, కందారపు మధూకర్, పోషాల అనిత వీరమల్లు, అశోక్, సర్పంచులు చెన్నోజు సూర్యనారాయణ, తుమ్మేటి రాజిరెడ్డి, సేద సారంగపాణి, మాడ ప్రకాశ్, కొంత మంది అధికారులు హాజరయ్యారు.





# సాత్విక కుటుంబాన్ని పరామర్శించిన డా.అప్పయ్య

*వెంకటాపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో బీరెల్లి సాత్విక ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాత్విక మృతి తల్లిదండ్రులకు తీరనిలోటని అన్నారు. మనోధైర్యంతో కుటుంబ సభ్యులు ఉండాలని ఆయన తెలిపారు. సాత్విక తల్లి ఆశావర్కర్‌గా గ్రామంలో విధులు నిర్వహిస్తుందని ఆ కుటుంబానికి జరిగిన అన్యాయం తనకెంతో బాధ కలిగిందని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి డిఎంఅండ్‌హెచ్ఓ రూ. 3 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూడిసి సమ్మయ్య, ఏఎన్ఎంలు స్వర్ణలత, వజ్ర, ఆశవర్కర్లు సబిత, స్వాతి, రజిత, వినోదలు పాల్గొన్నారు.



# జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు ఘన సన్మానం

### సరైనోడికి సరైన గుర్తింపునిచ్చిన కేసీఆర్

### టిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి

*వెంకటాపూర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియామకమైన పోరిక గోవింద్ నాయక్‌ను వెంకటాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఉద్యమ సమయంలో కీలకంగా పోరాడిన ఉద్యమకారుడు గోవింద్ నాయక్‌కు సిఎం కేసిఆర్ తగిన గుర్తింపునిచ్చారని తెలిపారు. పార్టీ అధిష్టానం ఇచ్చి ప్రతి కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ శ్రేణులను ఆయన సమాయత్తం చేశాడని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్నో ఉన్నత పదవులను అధిష్టించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ ‘ రైతు సంఘం ’ మహాసభను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి గఫూర్

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

నవంబర్ 3న ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న తెలంగాణ ‘ రైతు సంఘం ’ ములుగు జిల్లా ప్రథమ మహాసభకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎండి. గఫూర్ పిలుపునిచ్చారు. మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ రైతు సంఘం మహా సభ ఎండి. యాకూబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి గఫూర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పోడు భూముల సర్వే పారదర్శకంగా నిర్వహించి పోడు రైతులందరికీ న్యాయం చేయాలని, పోడు సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి వేధికగా నవంబర్ 3న జరిగే రైతు మహా సభ ఉపయోగపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా అధ్యక్షులు ఎండి. దావూద్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సభ్యులు సామ చంద్రారెడ్డి, మండల అధ్యక్షులు సారయ్య, రైతులు పాల్గొన్నారు.






# బీజేపీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో బీ జేపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏటూర్ నాగారం బీజేపీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం మాట్లాడుతూ మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భారతీయ జనతాపార్టీ గురించి టీఆర్ఎస్ వాళ్ల నోరు పారేసుకోవడం సరైంది కాదన్నారు. బీజేపీ దేశ భవిష్యత్, సమైక్యత కోసం పాటు పడుతుం దన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనే దుస్థితి బీజేపీకి లేదన్నారు. ఈ సిద్ధాంతం టీఆర్ఎస్‌కే వర్తిస్తుందన్నారు. మునుగోడులో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా గెలిచేది బీజేపీ పార్టీనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గద్దం సత్యం, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మీ, యువ మోర్చా మండల అధ్యక్షులు వినుకోల్లు చక్రవర్తి, ఎలేందర్, చిటమట శ్రీను, మాదరి స్వామి, ఎలుకపల్లి శ్రీను, పలక గంగ తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:*

ఏటూర్‌నాగారంలోని గిరిజన భవన్‌నందు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్' హైదరాబాదు వారిచే గిరిజన సహకార సంస్థ ఏటూర్‌నాగారం డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మేనేజర్‌లు, అకౌంటెంట్స్, గోదాం గుమస్తాలు, కంప్యూటర్ ఆపరేటర్లు, డీఆర్ డిపోలలో పనిచేస్తున్న సేల్స్ మెన్స్‌లకు నిత్యవసర వస్తువులు మరియు అటవీ ఉత్పత్తుల కొనుగోలు వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేయడానికి జీసీసీ వారి ద్వారా రూపొందించబడిన టీఎస్ జీసీసీ మొబైల్ సేల్స్ యాప్ పై అవగాహన కోసం శిక్షణ కార్యమ్రాన్ని శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు జీసీసీ డిఎం ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఐటీడీఏ పీఓ అంకిత్ పర్యవేక్షణలో నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డిజిఎం విజయ్ కుమార్, అకౌంట్స్ మేనేజర్ సత్యనారాయణ మరియు జీసీసీ సిబ్బంది పాల్గొన్నారు.





# నష్టపరిహారంపై గిరిజన రైతుల ఆందోళన

## కంపెనీ ప్రతినిధుల అడ్డగింత
## రాత్రి వరకు కొనసాగుతున్న ఆందోళన



**చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

నకిలీ విత్తనాలతో నష్టపోయిన తమకు పరిహారం చెల్లించాలంటూ గిరిజన రైతులు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని చెరువుకొమ్ముతండా గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం నెలకొంది. బాదితుల కథనం మేరకు వివరాలు ఈవిధంగా ఉన్నాయి. చెరువుకొమ్ముతండాతో పాటు పదహారుచింతల్ బోడమాణిక్యతండా గ్రామాల రైతులు ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగుకు శ్రీకారం చుట్టారు. వరంగల్‌లోని ఫర్టిలైజర్ షాపుల వద్ద రైతులు వరి విత్తనాలు కొనుగోలు చేశారు. వేసిన వరిపంట ఏపుగా పెరిగినా ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోయింది. వరి గొలుసు విడిచే దశలోనే పంట మొత్తం పాడైపోయిందని రైతులు పేర్కొన్నారు. నాసీ రకం విత్తనాల మూలంగా తాము పంటలు కోల్పోయామంటూ ఈ ప్రాంతంలో సుమారు 200ల మంది రైతులు గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఫిర్యాదుకు స్పందించి వెంటనే విచారణ చేయాలంటూ సంబందిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. దీంతో వ్యవసాయ అధికారులు పంట పొలాలను పరిశీలించి అధికారులకు నివేదిక అందించారు.

**కంపెని ప్రతినిధుల అడ్డగింత....**

కాగా సంబందిత విత్తన కంపెని ప్రతినిధులతో వ్యవసాయ అధికారులు మరోసారి తండాలకు చేరుకొని పంట పొలాలను పరిశీలించారు. ఈ విషయం తెలుసుకున్న గిరిజన రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పెద్ద మొత్తంలోతాము పంటలను నష్టపోతే కంపెని బాధ్యులు మాత్రం పరిహారం ఇస్తామనడంతో ఇందుకు రైతులు ఒప్పుకోలేకపోయారు. ఒక్కో రైతుకు రూ.10వేల పరిహారం అందించాలంటూ వారు డిమాండ్ చేశారు. వెంటనే వచ్చిన ప్రతినిధుల వాహనాలను అడ్డుకొని రోడ్డుపై బైఠాయించారు. పంట పొలాలను నమ్ముకొని ఆరుగాలం కష్టపడితే నకిలీ విత్తనాలు నట్టేట ముంచాయని వారు పేర్కొన్నారు. కంపెని ప్రతినిధులే బాధ్యత వహించాలన్నారు. తమకు నష్టపరిహారం చెల్లించని పక్షంలో ఇక్కడి నుంచి వెళ్లేది లేదని వారు ఆందోళన ఉధృతం చేశారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న అధికారులను సైతం వారు నిలిపి వేసి వారికి న్యాయం చేయాలంటూ పేర్కొన్నారు.

**పోలీసుల హామీతో ఆందోళన విరమణ....**

కాగా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అయినప్పటికి రైతులు ఆందోళన ఉధృతం చేశారు. నష్టపరిహారంపై స్పష్టమైన హామి ఇచ్చేంత వరకు తాము ఊరుకునేది లేమన్నారు. ఎస్ఐ నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు సూచనతో గిరిజనులు శాంతించి ఆందోళన విరమించారు. అనంతరం కంపెని బాధ్యులు పోలీసుల సంరక్షణలో స్టేషన్‌కు చేరుకొని వారికి హామి ఇచ్చి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సార్య, రవి, మోహన్‌నాయక్, రమేష్, జవహార్, లచ్చులు, రాములు, నర్సింహా, దస్రు తదితరులు పాల్గొన్నారు.

# బోధనలో లెసన్ ప్లాన్‌లు, టిఎల్ఎం వినియోగించాలి

## తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం చేయాలి
## ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని



**ములుగు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

ప్రాథమక స్థాయిలో బోధించే ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్‌లు, టిఎల్ఎం విధిగా వినియోగించాలని ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని అన్నారు. ములుగు మండలం కేంద్రంలో శుక్రవారం తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ములుగు మండల విద్యాశాఖాధికారి సామల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ తరగతి గదిలో బోధించే ఉపాధ్యాయులు అభ్యసన ఫలితాలు సాధించే దిశగా బోధన చేయాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు తాను బోధించే సబ్జెక్టుల్లో వార్షిక ప్లాన్, యూనిట్ ప్లాన్, పీరియడ్ ప్లాన్ తయారుచేసుకొని బోధించాలని ఆయన సూచించారు. ఎఫ్ఎల్ఎన్ ఆధారిత టైం టేబుల్ ఉండాలని, ప్రతి రోజు విద్యార్థులకు లైబ్రరీ పీరియడ్ నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఉత్తమ హస్పిటల్‌గా గణపురం

## గణపురం ఆరోగ్యకేంద్రాన్ని పరివీలించిన ఎంపిపి
## కాటారం ఆరోగ్యకేంద్రాన్ని జాతీయత పొందేలా కృషి చేస్తాం
## హస్పిటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపిపి సమ్మయ్య



**కాటారం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

జాతీయ స్థాయి ఉత్తమ ఆసుపత్రిగా అవార్డు పొందిన గణపురం ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంను శుక్రవారం కాటారం ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ ఛైర్మన్, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య పరిశీలించారు. వైద్యసేవలు, రోగులకు సౌకర్యాలు, ఆయుర్వే గార్డెన్, రికార్డులు మెంటనెన్స్ తదితర అంశాలను పరివీలించారు. ఈసందర్భంగా కాటారం ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటీ ఛైర్మన్, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..కాటారం ఆరోగ్యకేంద్రాన్ని అన్ని అంశాలలో అభివృద్ధి పరిచి, జాతీయ అవార్డులు పొందేలా కృషి చేస్తామని హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రదాన కార్యదర్శి కదారి విక్రమ్, ఓంసింగ్ తదితరులు ఉన్నారు.

# ఇన్నోవేషన్‌లతో మంచి భవిష్యత్..

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28, ప్రభాతవార్త:**

ఇన్నోవేషన్‌లతో మంచి భవిష్యత్ అని సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స టెక్నాలజీ(సీఎంఏటీ) సంచాలకులు డాక్టర్ ఆర్.రతీష్ అన్నారు. విశ్వవిద్యాలయ భౌతికశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య సిజె.శ్రీలత అధ్యక్షతన ఈనెల 28, 29తేదీలలో నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సు ఇన్నోవేషన్స్ ఇన్ ఫిజిక్స్ ఆఫ్ మాలిక్యూల్స్ అండ్ మెటీరియల్స్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని అధ్యాపకులను, పరిశోధకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భౌతిక శాస్త్రానికి ఉజ్వల భవిష్యత్ ఉందని, నూతన ఆవిష్కరణలతో మనిషి ఆయుర్ధాయం 31సంవత్సరాల నుంచి 71.9సంవత్సరాలకు పెరిగి ప్రపంచ సరాసరి 72.8 సంవత్సరాలకు చేరువగా ఉన్నాం అన్నారు. వాణిజ్య ఉపగ్రహాల పంపే ఇశగా భారతదేశం అడుగిడుతుందన్నారు. వంద సంవత్సరాల కాలం దాటినా కూడా మనం భౌతికశాస్త్రంలో నోబెల్ పొందలేకపోవడం శోచనీయం అన్నారు. విద్యార్థులు మరింత ఫోకస్‌గా ఉండాలన్నారు. ఆటోమొబైల్, ఫార్మసీ, టెక్స్‌టైల్స్ కేవలం మూడురంగాలకే పరిమితం కాకుండా సెమి కండక్టర్‌ల తయారీపై దృష్టిపెట్టాలన్నారు. ఈ దిశాలో భౌతికశాస్త్ర విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ వైరస్‌లను ఎదుర్కొని కొత్త వ్యాక్సిన్‌ల తయారీలో మాలిక్యూల్స్ ప్రధాన భూమిక వహించాయన్నారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆచార్యులు ఆచార్య వీరబ్రహ్మం మాట్లాడుతూ సైన్స్‌కు వెన్నుముఖ గణితశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం అని నేడు వీటికి ప్రాధాన్యత తగ్గి ఇంజనీరింగ్ వైపు విద్యార్థులు వెళ్లుతున్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి.పద్మజ, విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.గోపి, కాళహస్తి, ఎస్.వరలక్ష్మీ, నరేందర్, మంజుల, రాజుతోపాటు ఇవి.రావు, ఎం.నరసింహులు,, సరిత పాల్గొన్నారు.




# నిరంతరం వెలుగుతున్న వీధి దీపాలు

## పట్టించుకోని సిబ్బంది



**చెన్నారావుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి.గ్రామంలోని వాడ వాడన విద్యుత్ అధికారులు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. అట్టి వీధి దీపాలు వెలుగాల్సి ఉండగా మండలంలో భిన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాత్రి పూట వెలగాల్సిన వీధి దీపాలు పగలంతా వెలుగుతూనే ఉన్నాయి. గ్రామాలు, గిరిజన తండాలో సైతం ఎక్కడచూసినా వీధి దీపాలు వెలుగుతూ గ్రామ పంచాయతీ నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక చర్యలు తీసుకోవాల్సిన సిబ్బంది, అధికారులు పట్టించుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇదంతా పగలంతా వెలగడం వల్ల విద్యుత్ దుర్వినియోగం అవుతుందంటున్నారు. సంబందిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పత్తి, వరి పంటలను పరిశీలించిన డిఏఓ



**ములుగు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్ పత్తి, వరి పంటలను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరి పంటకు బాక్టీరియా ఎండాకు తెగులు, సుడి దోమ వస్తుందని, నివారణకు ఎరువుల వాడకం తగ్గించాలని, పొలంలో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. సిఓసి 3 గ్రాములు, 0.4 గ్రాములు స్ట్రిప్టోమైసిన్ నీటిలో కలిపి పిచికారి చేయాలని, ఒకవేళ పొలం పాలుపట్టే దశలో ఉంటే స్ట్రిప్టోమైసిన్ వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పచికారి చేయాలని సూచించారు. సుడిదోమ తొలిదశలో నివారణకు ఎసిఫెట్ లేదా ఇమిడక్లోప్రైడ్ పిచికారి చేయాలని, సుడిదోమ తీవ్రత ఎక్కువగా ఉంటే బుప్రోఫెజిన్ గాని నోవాన్ గాని లేదా పైమెట్రోజైన్ మందులను వరి మొదళ్లపై పడేలా పిచికారి చేయాలని తెలిపారు. అలాగే పత్తిపంటలో రసం పీల్చే పురుగులను జరిగిందని, నివారణకు ఫ్లోనికమైడ్ 80 గ్రాములు ఎకరాకు లేదా రిజెంట్ 300 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ఎం. సంతోష్, వ్యవసాయ విస్తరణాధికారి కె. తేజశ్రీ, సర్పంచ్ అక్కల రఘోత్తం, రైతులు కక్కెర్ల అశోక్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎరోల్ల రాహుల్‌కు కారుణ్య నియామకం ఉత్తర్వులుజారీ

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 28, ప్రభాతవార్త:**

జనవరి నెలలో అకాలమరణం చెందిన విశ్వవిద్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎరోల్ల కుమారస్వామి కుమారుడు ఎరోల్ల రాహుల్‌కు గురువారం రాత్రి నాల్గవ తరగతి ఉద్యోగిగా కారుణ్య నియామకం ఉత్తర్వులు వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి అందచేశారు. విశ్వవిద్యాలయ పరిపాలన విభాగం(నాన్‌టీచింగ్)లో కామాటిగా పోస్టింగ్ చేశారు.



# క్యాన్సర్ పట్ల మహిళల్లో చైతన్యం అవసరం

**-నగర మేయర్ గుండుసుధారాణి**

**-క్యాన్సర్ అవగాహన మెగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన మేయర్**

**-స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్ గుర్తింపు**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



క్యాన్సర్ పట్ల మహిళల్లో చైతన్యం అవసరమని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. గ్రేటర్ వరంగల్ మహానగరపాలక సంస్థ, కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ, జాతీయ సేవాపథకం, షీటీం ఒమేగా బన్ను మెగా హాస్పటల్ కూరపాటి హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహణ ర్యాలీని నగర మేయర్ హన్మకొండలోని వేయిస్థంబాల దేవాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రోజు, రోజుకు క్యాన్సర్ మహమ్మారిలా విస్తరిస్తుందని, 45 సంవత్సరాలు దాటిన మహిళలు తప్పకుండా పరీక్షలు నిర్వహించుకోవాలని, క్యాన్సర్ నిర్ధారణ అయితే భయపడాల్సిన పనిలేదని, మందులతో నయం చేయవచ్చని, చాలా మంది మహిళలు అవగాహణ రాహిత్యం వల్ల, మొహమాటం, సౌకర్యాల లేమి వంటి కారణాల వల్ల స్క్రీనింగ్‌పరీక్షలు చేసుకోవడం లేదన్నారు. యువత గంజాయి, గుడుంబా, తంబాకు, సిగరెట్టు, గుట్కాలకు బానిసలై క్యాన్సర్ భారిన పడుతున్నారని మేయర్ ఆవేదన వ్యక్తం చేశారు. మారిన జీవనశైలి, ఆహార అలవాట్ల వల్ల చిన్నతనంలోనే ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. ప్రపంచాన్ని భయపెడుతున్న రొమ్ము క్యాన్సర్ విషయంలోనూ ఇదే జరుగుతుందన్నారు. ఒకప్పుడు పెద్ద వయస్సులో మాత్రమే కనిపించేది ఈ మహమ్మారి నేడు 30 నుంచి 40 సంవత్సరాల వారిలోనూ కనిపిస్తున్నది, ఆందోళనకరమని అన్నారు. చాపకింద నీరులా విస్తరిస్తున్న రొమ్ము క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహణ కల్పించి ప్రజలను కాపాడేందుకు ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్‌నెలను బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహణ కల్పించే నెలగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో నియంత్రణ పట్ల సీఎం కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌లు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో మొబైల్ స్క్రీనింగ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్ధారణ పరీక్షలు నిర్వహించి లక్షణాలున్న వారిని గుర్తించి చికిత్స అందించడం జరుగు తుందన్నారు. హైదరాబాద్ ఎంఎన్‌జేలో కొత్తగా రూ. 30 కోట్లతో ఎనిమిది మాడ్యులర్ థియేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఒకటి రోబోటిక్ థియేటర్ కావడం విశేషమన్నారు. సీఎం కేసీఆర్ ఎంఎన్‌జే దవాఖానాను 120 కోట్ల రూపాయలతో స్టేట్ క్యాన్సర్ సెంటర్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ హన్మకొండ చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, ఆవాల రాధికారెడ్డి, అరుణ విక్టర్, జన్ను షిభారాణి అనిల్, జక్కుల రజిత, బల్దియా సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, సీడబ్ల్యూసీ సభ్యురాలు అనితారెడ్డి, ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ సంధ్యారాణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ తుమ్మ ప్రభాకర్ రెడ్డి డాక్టర్ కూరపాటి రమేష్, కూరపాటి రాధిక, డాక్టర్ చరంజీత్ రెడ్డి, డాక్టర్ దుస్సా వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## కేసిఆర్ కుటిల రాజకీయాలకు కాలం చెల్లిపోయింది

**కార్పోరేటర్ గురుమూర్తి శివన్న**

హసన్‌పర్తి అక్టోబర్28 ప్రబాతవార్త



మునుగోడు ఉప ఎన్నికల్లో గెలవడానికి కేసిఆర్ చేస్తున్న కుటిల రాజకీయాలకు కాలం చెల్లిపోయిందని 66వ డివిజన్ కార్పో రేటర్ గురుమూర్తి శివన్న అన్నారు. తెలంగాణ బిజేపి రథసారది బండి సంజయ్ పిలుపు మేరకు మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సంధర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతు రాష్ట్రంలో గల్లీ రోడ్లను చక్కదిద్దని కేసిఆర్ ఢిల్లీఓ ఏం చేస్తాడని ట్విట్టర్ లో టిల్లు పలుకులు చెప్పే కేటిఆర్ తండ్రి కొడుకులు ఇక చేసేది ఏంలేదని అన్నారు. డిపాజిట్లను కోల్పోయే ఎమ్మెల్యేలను బిజేపి కొనుగోలు చేసుకుని ఏం చేస్తుందని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికలతోనే టిఆర్ఎస్ భవిశ్యత్తును కోల్పోతుందని, రాష్ట్రంలో రానున్నది బిజేపియేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి కుమారస్వామి, మారపెలిల్ల రాంచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, ప్రదాన కార్యదర్శి తంగల పెల్లి రమేష్, ఉపాధ్యాక్షులు బండారి శేఖర్, తాళ్ల శ్యాంసుందర్, ఓజ్జ కుమార్, దూలం సురేష్, దాట్ల సునిల్, ఇమ్మడి కరుణాకర్, పర్లపెల్లి రాజ్‌కుమార్, వెలుగంటి తిరుపతి రెడ్డి. పోలెపాక నిశాంత్, పర్శ సతీష్, దాది మదుసుదన్, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**ఎఐకెఎస్ రాష్ట్రనాయకులు ముమ్మడి శ్రీకాంత్**

మామునూర్ అక్టోబర్28 ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కన్వీనర్ చుక్కయ్య, నాయకులు బండి పర్వతాలు, ముమ్మడి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ధర్మాసాగర్ మండల కేంద్రంలో బొల్లం సాబరాజు అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభకు ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గతంలో 150 వరి కొనుగోలు కేంద్రాలు ఉండేవని ఇప్పుడు ఇంకా వందకు పైగా కేంద్రాలను పెంచాలని అన్నారు అకాల వర్షాల కారనంగా రైతులు ధాన్యం నష్టపోతున్నారని వారికి వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని అన్నారు. రైతు పండించిన దాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని, మోక్కజొన్న, పత్తి ప్రభుత్వమే కొనేగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధరణీ ద్వారా తీసుకు వచ్చిన భూసమస్యలను పరిష్కరించక పోతే భవిస్యత్తులో పెద్ద ఎత్తున ఆంధోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండల రైతు సంఘం నూతన కమిటీని 15 మందితో ఎన్నుకుని మండల కన్వీనర్‌గా బొల్లం సాంబరాజు, కోకన్వీనర్‌గా మేకల రోహిత్, శ్రీనివాసులను, నియమించారు. శ్రీనివాస్, రఘు, శేఖర్, రోహిత్ భాగ్యమ్మ, రాగవులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో తూర్పు నాయకులు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త



రానున్న మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ తూర్పు ఎ మ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ 19 వార్డుకు చెందిన ఓటర్ మహాశయులను కలిసి తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించారని ఓటర్ మహాశయులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పోరేట్ వస్కుల బాబు, తూర్పు నాయకులు జక్కం ప్రవీణ్, వేముల నాగరాజు, చిలువేరు పవన్, ఖయ్యూం, గోగుల వెంకటేష్ ఉప్పుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రెండు గంటల్లో ఏటిఎమ్ డ్రా చేస్తున్న వ్యక్తిని చేజ్ చేసిన పోలీసులు

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం దర్మారం గ్రామానికి చెందిన బలసాని రమేష్ ఏటిఎమ్ కార్డు పోగొట్టుకున్నానని అందులో ఉన్న 1,44,000 రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు డ్రా చేస్తున్నారని పోలీస్టేషన్‌లో పిర్యాదు చేయగా సీసీ పుటేజీల ఆదారంగా కేవలం రెండు గంటల వ్యవదిలోనే అతన్ని పోలీసులు గుర్తించారు.శాయంపేట మండల గోవిందాపూర్ గ్రామానికి చెందిన నర్రా అజయ్ అని తెలియడంతో అతనిని అదుపులోకి తీసుకొని డ్రా చేసిన అమౌంట్ ను రికవరి చేయడం జరిగిందని పరకాల ఎసిపి శివరామయ్య తెలిపారు.ఇందులో సీఐ కిషన్,ఎస్సై ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# పర్మిట్ రూం పేరుతో వైన్స్ షాపుల ఇష్టారాజ్యం

**-ఎక్సైజ్ నిబంధనలు భేఖాతరు**

**-బార్లను తలపిస్తున్న వైన్స్ షాపులు**

**-వైన్స్‌ల ముందే సిట్టింగులు**

**-సంబంధమే లేదన్నట్లుగా సంబంధిత అధికారులు**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



గ్రేటర్ వరంగల్ నగరంలో జనావాసాల మధ్య మెయిన్ రోడ్డు, ఆలయ, పాఠశాలల సమీపంలోనే విరివిగా మద్యం దుకాణాలు వెలిశాయి. నగరంలో పలుచోట్ల మెయిన్ రోడ్డుపైనే మద్యం దుకాణాలు వెలువడం వాటి ఎదుటే విచ్చలవిడిగా మందుబాబులు గంటల తరబడి వాహనాలు పార్కింగ్ చేసి మద్యం సేవించడం ద్వారా సామాన్య ప్రజలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఇప్పటికే ఇరుకు రోడ్లతో నగర ప్రజలు నరకం చూస్తుంటే దీనికి తోడు జనావాసాల మధ్య వైన్స్ దుకాణాలు ఉండడం వల్ల వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల వైన్స్ దుకాణాల ఎదుట రోడ్లపైనే విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్న పట్టించుకునే నాధుడే లేడు అంతేకాకుండా ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా తినుబండారాలను ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా రోడ్లపైనే క్యాంటీన్‌లను నడుపుకుంటూ మద్యం దుకాణాల యజమానులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గతంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారికి సమయం లేక పట్టించుకోవడం లేదనే గుసగుసలు ప్రజల మధ్య వినబడుతున్నాయి. ఒకవేళ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారికి సమయం లేక పట్టించుకోవడం లేదనే గుసగుసలు ప్రజల మధ్య వినబడుతున్నాయి. ఒక వేళ అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల సంబంధిత అధికారుల పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుంది. మద్యం షాపుల ఎదుట రోడ్లపైనే బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని పట్టించుకోకుండా ఆ పరిసర ప్రాంతాల్లోనే అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ మద్యం దుకాణాల యజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ, సంబంధిత అధికారులు మత్తు వదిలి నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న వైన్స్ దుకాణ యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.




# నేడు క్రీస్తుజ్యోతి కళాశాలలో సిల్వర్‌జూబ్లీ ప్రారంభవేడుకలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

జనగామ క్రీస్తుజ్యోతి కళాశాలలో సిల్వర్ జూబ్లీప్రారంభవేడుకలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. సిల్వర్ జూబ్లీ ప్రారంభోత్సవ వేడుకలనుద్దేశించి డైరెక్టర్ ఫాదర్ ఆగస్టిన్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో అంకితభావం, అనుభవం, అత్యున్నతమైన విద్యార్హతలు కలిగిన ఆచార్య బృందం సేవలందించడం గర్వించదగిన విషయం అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో 25సంవత్సరాలుగా దేశం గర్వించగలిగేలా విద్యార్థులను, శాస్త్రవేత్తలను తయారుచేస్తున్న ఏకైక సంస్థ క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల అని వివరించారు. నేడు(శనివారం) 25సంవత్సరాల గ్రాడ్యుయేషన్ సంబరాలను జరుపుకోనున్నామని తెలిపారు. క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల 1998, అక్టోబర్ మాసంలో వరంగల్ డయాసిసన్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించి దేశాభివృద్ధికి సహాయపడాలన్న ముఖ్య ఉద్దేశంతో సుమారు 60ఎకరాల విస్తీర్ణంలో జనగామ జిల్లా యశ్వంతాపూర్ గ్రామంలోని కొలంబోనగర్‌లో స్థాపించారన్నారు. ఈవిధంగా అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుత జనరల్ మేనేజర్ ఉడుముల బాల ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో పేరొంది 25సంవత్సరాల సిల్వర్‌జూబ్లీ వసంతోత్సవ దిశగా ముందుకు సాగుతున్న ఏకైక క్యాథలిక్ క్రిస్టియన్ మైనార్టీ సంస్థ సీ.జే.ఐ.టీ.ఎస్. అన్నారు. కళాశాలలో విద్యార్థులు 70శాతం బాలికలు, 30శాతం బాలురు ఉన్నారు. ప్రస్తుత సంవత్సరం 140మంది బోధనా, 50మంది బోధనేతర సిబ్బంది ఉన్నారని తెలిపారు. కోర్సుల పరంగా 4, 5బిటెక్ డిప్లొమో ఇంజనీరింగ్ కోర్సులు, ఒక ఎంటెక్ కోర్సు కలదు. సౌకర్యాల విషయంలో మూడు అత్యాధునిక సౌకర్యవంతమైన భవనాలు, బాలబాలికలకు వేర్వేరు రెండు వసతిగృహాలు, పది శీతలీకరణ(ఫుల్ ఏసీ), కంప్యూటర్ ల్యాబ్‌లు, 42 ఇతర ప్రయోగశాలలు, విశాలవంతమైన ఆటస్థలం, సుమారు 90వేల పుస్తకాలతో ప్రత్యేక గ్రంథాలయం, క్యాంటీన్, ఆచార్యులకు 20డబుల్ బెడ్‌రూమ్‌లు గల నివాసగృహాలు కలవు అన్నారు. ప్రతిదినం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు కళాశాల సొంత బస్సులు కలవని, గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులలో గల నైపుణ్యాలను, వెలికితీసి దేశభవిష్యత్‌కు ఉపయోగపడేలా విద్యార్థులకు తగిన శిక్షణ, ప్రోత్సాహం ఇస్తు తమ సంస్థ ద్వారా సమాజానికి ఉపయోగపడేలా తయారు చేయడం కళాశాల ముఖ్యలక్ష్యం అన్నారు. కళాశాల నుంచి ఉత్తీర్ణులైన పాత విద్యార్థులు అనేకమంది వివిధ అత్యున్నత స్థానాలలో ఉన్నారని, వారిలో కొందరు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్, మేనేజర్(జనరల్ ఎలక్ట్రికల్స్) స్మిత, సీనియర్ సైంటిస్ట్ ఇస్రో చంద్ర మొదలైన వారు ఉన్నారని తెలిపారు.



## బాధితులను పరామర్శించిన కడియం శ్రీహరి

**రఘునాథపల్లి,అక్టోబరు 28, ప్రభాతవార్త:**

రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి, కోడూరు గ్రామాలలో పలు కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు.



కంచనపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ గవ్వాని నాగేశ్వరరావు అనారోగ్య కారణాల వల్ల ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా వారిని పరామర్శించి ఆరోగ్యక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కోడూరు గ్రామ టీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గొరిగె అంజయ్య తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో జిల్లా రైతుసమన్వయ సమితి సభ్యులు మారజోడురాంబాబు, రైతు కోఆర్డినేటర్ గొరిగె రవి, బిక్కునాయక్, చెంచురమేష్, హుస్సేన్‌నాయక్, గైని శ్రీనివాస్, ప్రకాష్‌రెడ్డి, గడ్డమీది కిరణ్‌గౌడ్,వడ్లకొండ శివప్రసాద్, రంగు రాంబాబు, పలు గ్రామసర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## నేడు గీతాశ్రమంలో శ్రీల ప్రభుపాదులవారికి పుష్పాంజలి.. ప్రవచనము

**జనగామ కల్చరల్, అక్టోబరు 28, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం వ్యవస్థాపక ఆచార్యులు, జగద్గురువు శ్రీల అభయచరణారవింద భక్తివేదాంతస్వామి ప్రభుపాదుల వారి తిరోభావ తిథి. ఈసందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించబడునని జనగామ హరేకృష్ణ భక్తబృందం తెలిపారు. శనివారం సాయంత్రం 5.30గంటల నుంచి 8గంటల వరకు జనగామ సిద్దిపేట రోడ్డువైపుగల గీతాశ్రమం మందిరంలో శ్రీల ప్రభుపాదులవారికి పుష్పాంజలి, గ్లోరిఫికేషన్, ప్రభుపాదులవారి లీలలపై ప్రవనము, హరినామ సంకీర్తన, భగవద్గీత ప్రవచనం



కార్యక్రమం జరు గునని తెలిపారు. అలాగే దామోదరునికి హారతిసేవ, కీర్తన జరుగునని, అనంతరం ప్రసాద వితరణ జరుగునని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ప్రజలవద్దకు ఆర్‌టీసీ..

**రఘునాథపల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త:**

ఆర్‌టీసీ అభివృద్ధికి ప్రజలు తోడ్పాటు అందించాలని జనగామ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న కోరారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో ప్రజలవద్దకే ఆర్‌టీసీ అనే కార్యక్రమాన్ని డిపో మేనేజర్ శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచ్ విజయ నాగేశ్వరరావు అధ్యక్షతన వారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఆర్‌టీసీని ఆదరించాలని, ఆర్‌టీసీ బస్సులో ప్రయాణించాలని, ఆర్‌టీసీ బస్సు మనందరిది కావున సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, ఆర్‌టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని, బస్సులో ప్రయాణం చేసేలా చూడాలని గ్రామస్థులను కోరారు. సమావేశంలో ఆర్‌టీసీ సిబ్బంది కుర్ర సురేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ దైద ప్రభాకర్ ఏలియా గ్రామస్తులు పాల్గొన్నారు.



## పరిశ్రమలు నెలకొల్పుకునే ఔత్సాహికులకు సహకరిస్తాం

**జనగామ టౌన్, అక్టోబరు 28, ప్రభాతవార్త:**

పరిశ్రమలు నెలకొల్పుకుని ఔత్సాహికులు ఉపాధి పొందేందుకు ఆసక్తితో ముందుకు రావాలని ఖాదీ గ్రామీణ పరిశ్రమ మండలచైర్మన్ మహమ్మద్ యూసుఫ్ జాహీద్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర కాది విలేజ్ ఇండస్ట్రిస్ బోర్డు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉపాధికల్పన ద్వారా ఉపాధిపై అవగాహన కార్యక్రమాన్ని ఖాధీ గ్రామీణ పరిశ్రమ మండల చైర్మన్ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధికల్పన ద్వారా అవగాహన ఉన్న రంగాలను ఎంచుకుని శిక్షణ పొందాలన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న ఉత్పత్తులను చేపట్టి పరిశ్రమలను నెలకొల్పుకోవాలన్నారు. ఔత్సాహికుల పక్షాన ఖాదీ గ్రామీణ పరిశ్రమ మండలి నిలుస్తుందని పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధికై చిన్నతరహా పరిశ్రమలను చేపట్టవలసిన ఆవశ్యకత ఉందన్నారు. సమాజంలో నిత్యం అవసరం ఉండే ఎన్నో పరిశ్రమలు ఉన్నాయని వాటిని చేపట్టడంవలన ఆర్థికంగా బలోపేతం అవుతామన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి రమేష్ మాట్లాడుతూ పెట్టుబడి పెట్టే పరిశ్రమలుఅనేకం ఉన్నాయని, ప్రజల అవసరాలు గుర్తించి డిమాండ్ ఉన్న పరిశ్రమలను చేపడితే రాణించే అవకాశం ఉందన్నారు. ఎస్సీకార్పొరేషన్ అధికారి వెంకన్న మాట్లాడుతూ గ్రామీణప్రాంతాలలో పాడిపరిశ్రమకు మించింది మరొకటి లేదన్నారు. కోళ్లఫారాలు, చేపల పెంపకం వంటివి చేపడితే అధిక లాభాలు ఉంటాయన్నారు. బీసీకార్పొరేషన్ అధికారి రవీందర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనపై నిరుద్యోగ యువత శిక్షణ పొందిన తరువాతనే నెలకొల్పుకోవాలన్నారు. తమశాఖ ద్వారా 250మది లబ్ధిదారులకు 50వేల రుణాలు గల పలు యూనిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణరాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమ మండలి జాయింట్ సీఈవో సత్యనారాయణ, గ్రామీణాభివృద్ధి అధికారి రామ్‌రెడ్డి, రీజినల్ అధికారి అశోక్, ఎల్‌డీఎం శ్రీధర్ పాల్గొన్నారు.



## అధికారులు బాధ్యతతో మెదలాలి..

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:**

డివిజన్‌కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి జనగామ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇప్పగూడెం గ్రామ ఎంపీటీసీ గండి విజయలక్ష్మి తమ గ్రామంలో 18మంది డెంగ్యూ జ్వరాల బారినపడ్డారని, మరికొంతమంది మలేరియా జ్వరాల బారినపడ్డారని, వైద్యాధికారులు ఎందుకుస్పందించడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా సద్దులబతుకమ్మ పండుగరోజు మహిళలంతా బతుకమ్మ ఆడుతుంటే కరెంటు తీసివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను కోరారు. శివునిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నుంచి తీసి పాఠశాల ముందు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ గుర్రం రాజు ఏఈని కోరారు. అదేవిధంగా సీడీపీవో ప్రతి సమావేశానికి హాజరు కాకుండా సమస్యలపై స్పందించకుండా అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది కాబట్టి సీడీపీవోను బదిలీ చేయాలని ఎంపీటీసీ రాజు సభలో కోరారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి బెల్టుషాపుల వల్ల ప్రయాణీకులకు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాటిని వెంటనే తొలగించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీటీసీ మునిగెల రాజు ఆబ్కారీ సీఐని కోరారు. అనంతరం స్టాండింగ్ కమిటీ చైర్మన్ రవి, ఎంపీపీ రేఖ గట్టయ్య మాట్లాడుతూ అధికారులు సభ మర్యాదను పాటిస్తూ బాధ్యతతో మెదలాలని సూచించారు. అదేవిధంగా సభలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ప్రతీ సర్వసభ్య సమావేశానికి అన్నిశాఖల అధికారులు విధిగా హాజరు కావాలని, లేనిపక్షంలో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దార్ పూల్‌సింగ్, ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసుల ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని మా గార్డన్‌లో శనివారం నిర్వహించే రక్తదాన శిబిరంలో యువకులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని స్థానిక సీఐ అల్లె రాఘవేందర్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రక్తదానం అన్నిటికంటే గొప్పదానమన్నారు. రక్తదానం చేయడంవల్ల ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అలాగే తలసేమియా వ్యాధి గ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సీఐ కోరారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం

**భూపాలపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**

ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు జయశంకర్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని జిల్లా అధ్యక్షుడు నాగుల అరవింద్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు షట్టర్స్, దుప్పట్లు పంపిణీ చేయాలని, జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్టల్స్‌లో మెడికల్ క్యాంపులను నిర్వహించాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సాయిప్రదీప్, కొండ్ర సాయితేజ, తిరుపతి పాల్గొన్నారు.



## డిసెంబర్ 12న ఎన్ఎంఎంఎస్ పరీక్ష

**భూపాలపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**

2022-23 విద్యా సంవత్సరానికి గాను నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష డిసెంబర్ 12న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాస్టల్ సౌకర్యం లేని 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని, నవంబర్ 7వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వార్షిక ఆదాయం 3 లక్షల 50 వేలకు మించి ఉండరాదని, గత సంవత్సరం ఏడవ తరగతి పరీక్ష ఉత్తీర్ణత కావాలని తెలియ జేశారు. జిల్లా పరిషత్, ఆదర్శ పాఠశాలల్లో చదువుతూ హాస్టల్ వసతి లేనటువంటి విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## 50 శాతం రాయితీతో కంప్యూటర్ శిక్షణ

**భూపాలపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని ఐటీ మాస్టర్ స్కిల్ సెంటర్ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీతో కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుత సమయంలో ఏ ఉద్యోగం పొందాలన్నా, ప్రమోషన్ దక్కాలన్నా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా మారిన క్రమంలో ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందజేస్తామని వెల్లడించారు. డీసీఏ, పీజీడీసీఏ, వెబ్ డిజైనింగ్ అండ్ ప్రోగ్రామింగ్, సీటీటీసీ, హార్డ్‌వేర్ అసెంబ్లింగ్‌లో శిక్షణ ఇస్తామని, వివరాలకు 9542736524లో సంప్రదించాలని కోరారు.

## ఉచిత ఫిజికల్ ట్రైనింగ్

**భూపాలపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**



భూపాలపల్లి నియోజక వర్గం నుండి జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోచింగ్ ద్వారా ఎంపికైన ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుందని ట్రస్ట్ జనరల్ సె క్రటరి గండ్ర గౌతమ్‌రెడ్డి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఫిజికల్ ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుందని, పేరు నమోదు చేసుకునేందుకు 9032484322లో సంప్రదించాలని కోరారు.

## సైబర్ నేరాలపై వెబినార్ సదస్సు

**భూపాలపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**

జిల్లా షీటీం ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాలపై వెబినార్ సదస్సును జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాసులు నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రకరకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ప్రజలు అన్ని మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోసపోయాక బాధపడే కన్నా ముందే జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో సైబర్ నేరాలు జరుగుతున్న తీరు తదితర వివరాలను వెబ్‌నార్ ద్వారా వివరించారు. అలాగే షీటీం ప్రత్యేకించి మహిళల కోసం ఏర్పాటు చేసినందున మహిళలు ఎలాంటి ఆపదలో ఉన్నా అత్యవసర పరిస్థితుల్లో 9440904730కు గాని 100కు ఫోన్ చేయాలని సూచించారు.



## ఐఎన్‌టియుసి నాయకులకు యాత్ర గుర్తింపు కార్డులు

**భూపాలపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**



భారత్ జోడో యాత్రలో పాల్గొంటున్న ఐఎన్‌టియుసి నాయకులకు ప్రత్యేక గుర్తింపు కార్డులను ఆ సంఘం జాతీయ కార్యదర్శి బి జనక్‌ప్రసాద్ అందజేశారు. గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణలో జరుగుతున్న భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు వీలుగా ఈ కార్డులను అందజేయగా ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రచార కార్యదర్శి పసునూటి రాజేందర్, నాయకులు అక్బర్‌అలీ పాల్గొన్నారు.

## మునుగోడులో గెలుపు టీఆర్ఎస్ పార్టీదే

**-ఎమ్మెల్యే ఇంచార్జ్ నన్నపునేని నరేందర్**

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ 19వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే 14, 19 వార్డుల ఇంచార్జ్ నన్నపునేని నరేందర్, ఎంపీ పసునూరి దయాకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడప గడప తిరుగుతూ టీఆర్ఎస్ పార్టీ గెలుపు ఆవశ్యకతను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటరు మహాశయులను ఓట్లను అభ్యర్థించారు. మునుగోడు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జిల్లా నాయకులు గోపాల్ నవీన్ రాజ్, భోగి సురేశ్, ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటియుసి పోరాట ఫలితంగా హైకోర్టు తీర్పు

**-సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి**

**-ఏఐటియుసి కేంద్ర కమిటీ నాయకులు కొరిమి రాజ్‌కుమార్**

**భూపాలపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**



గత కొంత కాలంగా సింగరేణి పరిశ్రమలో కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని చేపట్టిన పోరాట ఫలితంగా శుక్రవారం హైకోర్టు తీర్పు ఇచ్చిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడించారు. పట్టణంలోని కామ్రేడ్ కోమురయ్య భవన్‌లో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మిక సమస్యలు పరిష్కారం కావాలంటే ఎన్నికలు అనివార్యమని, తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టులో ఏఐటియుసి జూలై మాసంలో కేసు వేయటం జరిగిందని అన్నారు. ఈ మేరకు శుక్రవారం సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వంను ఆదేశించిందని పేర్కొన్నారు. సింగరేణిలో గుర్తింపు ఎన్నికల కాలపరిమితి ముగిసి సుమారు రెండున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికి ఎన్నికలు నిర్వహించనందున ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో హైకోర్టు, చీఫ్ లేబర్ కమీషనర్, డిప్యూటీ లేబర్ కమీషనర్, సింగరేణి సీఎండీని కోరటం జరిగిందని అన్నారు. ఈ విషయంలో స్పందించిన హైకోర్టు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించినందున తక్షణమే జరపాలని రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## కేటీపీపీని ఆకస్మిక తనిఖీ చేసిన విజిలెన్స్ ఎస్పీ

**భూపాలపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**



గణపురం మండలం చెల్పూర్ కేటీపీపీని శుక్రవారం టీఎస్ జెన్‌కో విజిలెన్స్ ఎస్పీ ముత్యంరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విజిలెన్స్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా ప్లాంట్ విజిట్‌కు వచ్చిన ముత్యంరెడ్డిని స్థానిక అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ప్లాంట్‌లోని పలు విభాగాలను తనిఖీ చేసి దుబ్బపల్లె గ్రామంలో గల ఇండ్లు వివరాలను సేకరించారు. ఇటీవల సీఎండీని అడ్డుకునేందుకు గల కారణాలపై విచారణ చేపట్టినట్లు తెలిసింది.

## కాంట్రాక్ట్ కార్మికుల డైలీ మస్టర్‌లపై విచారణ చేపట్టాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**



భూపాలపల్లి సింగరేణి ప్రాంతంలో కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన డైలీ మస్టర్ల విషయంలో అక్రమాలు జరుగుతున్నందున విజిలెన్స్ విచారణ చేపట్టాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్ మాట్లాడుతూ భూపాలపల్లి సింగరేణి ప్రాంతంలో 11 ప్రదేశాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ కోసం కాంట్రాక్ట్ కార్మికులను నియమించటం జరిగిందని అన్నారు. సుమారు 400 నుండి 500 మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తుండగా ప్రతి రోజు వారి రికార్డులలో సంబంధిత కార్మికులు రానప్పటికి మస్టర్ వేసి కొంత మంది అధికారుల ఇండ్ల వద్ద పనులు చేయించటం జరుగుతుందని ఆరోపించారు. కాగా అట్టి మస్టర్లకు సంబంధించిన సొమ్మును కొంత మంది అధికారులు కాజేస్తున్నారని, కొంత మంది అండర్‌గ్రౌండ్ జనరల్ మజ్దూర్‌లను డిప్యూటేషన్‌గా తీసుకొని సంబంధిత అధికారులు జల్సాలు చేస్తు న్నారని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులకు తెలియకుండా అక్రమ మస్టర్లు వేసి అక్రమాలకు పాల్పడుతున్న విషయంలో విచారణ చేపట్టాలని అప్పం కిషన్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు తిరుపతి, రాకేష్, శ్రీనివాస్, హేమంత్, నాగరాజు, ప్రశాంత్, శ్రీకాంత్, మహేందర్, పవన్, రమేష్ పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి ప్రమాదకరమైన బిల్లును రద్దు చేయాలి

__మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:__

రాష్ట్రంలో వస్తువు, ప్రజారవాణా కల్పిస్తూ ప్రజలకు సౌకర్యంగా పనిచేస్తున్న కార్మిక వర్గానికి ప్రమాదకరమైన 2019 రోడ్ సేఫ్టీ బిల్లును వెంటనే రద్దు చేయాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రోడ్డు రవాణా సంస్థ కార్యాలయంలో అధికారి రమేష్ రాథోడ్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక రంగంలో డ్రైవర్, ఓనర్ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల కొద్ది మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వం చిన్నచూపు చూడడం వలన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్, వర్కర్స్ అధిక పన్నులు చెల్లిస్తూ చలాన్ల రూపంలో వేలకోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయడం గాని, భీమా సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, ఇరుగు అనిల్, పైండ్ల యాకయ్య, పాషా, తదితరులు పాల్గొన్నారు.



## సమయ పాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

__మరిపెడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:__

సమయ పాలన పాటించని అధికారులపై శాఖాపర ంగా చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ మండలాధ్యక్షులు తప్పెట్ల విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు అధికారులు ఉదయం 12:00 గంటలైనా హాజరు కావడం లేదన్నారు. సుదూర ప్రాంతాల నుండి అధికా రులు అప్ అండ్ డౌన్ చేస్తూ సమయపాలన పాటించలేకపోతున్నారన్నారు. ఉద్యోగం చేసే చోటనే నివాసముండే విధంగా జిల్లా అధికారులు చొరవ చూపాలన్నారు. రెగ్యులర్ మండల విద్యాశాఖాధికారి లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇష్యారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్ కుమార్, నవీన్, వెంకటేష్, విజయ్, వికాస్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.




## బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

__చందుర్తి, ప్రభాతవార్త :__

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఐసిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల పరిరక్షణ సమావేశం జరిగింది. గ్రామంలో సర్పంచ్ న్యాత విజయ జార్జి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలల పరిరక్షణపై అవగాహన కల్పించారు. 0 నుండి 18 సంవత్సరాలలోపు పిల్లల యొక్క సమస్యల గురించి చర్చించారు. బాల్య వివాహాలు అరికట్టాలని, పిల్లలపై అత్యాచారాలు, అక్రమ దత్తత, బిక్షాటన చేయు పిల్లల వివరాలపై చర్చించారు. ఏ విధమైన పిల్లల సమస్యలు ఉన్నా ఈ కమిటీ పరిష్కరించుకోవాలని, లేనిచో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా బాలల హక్కులను రక్షించడం, ఈ గ్రామాన్ని బాలల స్నేహపూరిత గ్రామంగా తీర్చిదిద్దడమే ఈ కమిటీ యొక ్క ముఖ్య ఉద్దేశ్యం అని సామాజిక కార్యకర్త విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, అంగన్వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక పాటవాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, విద్యా కమిటీ చైర్మన్ అంబాల దాసు, ఆశ కార్యకర్తలు రమణ, వసంత సిఎ కవిత తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రం ఇష్టానుసారంగా పెట్రోల్, డీజీల్ ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తోంది

**-- బైకులను తాళ్ళతో కట్టి లాగుతూ వినూత్న నిరసన**

**-- పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసిన గెల్లు**

__జమ్మికుంట, ప్రభాత వార్త:__

దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెనుభారం మోపుతుందని టిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజీల్ ధరల పెంపుకు నిరసనగా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో యువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బైకులను తాడులతో కట్టి లాగుతూ పెట్రోల్ బంక్‌ల వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేలను కొనే సంస్కృతి బిజెపి పార్టీకి లేదు

**- బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి**

__పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.__

ఎమ్మెల్యేలను కొనే సంస్కృతి బిజెపి పార్టీకి లేదని బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో తెరాసా పార్టీ నాయకులు ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని బిజెపి పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రగతి భవన్ బ్యానర్‌పైన 400 కోట్ల బడ్జెట్‌తో ఫామ్ హౌస్‌లో తీద్దాం అనుకున్న సినిమా తీరా బ్యాగులు ఓపెన్ చేసే సరికి అట్టర్ ఫ్లాఫ్ అయిందని తెలిపారు. ఫామ్‌హౌస్ తెరాసా పార్టీ వాళ్లది, ఎమ్మెల్యే వాళ్ల వాళ్ళు, సమాచారం ఇచ్చిన వారు పార్టీకి చెందిన వారు కేవలం మునుగోడు బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలుస్తారనే ముందస్తు సర్వేల భయంతోనే కెసిఆర్, కెటిఆర్‌లు ఈ ఫాం హౌస్ డ్రామాకు తెరలేపారని సురేష్ రెడ్డి తెలిపారు. ప్రజలే రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, మోలుగురి రాజవీరు, మోరే మనోహర్, ఠాకూర్ క్రాంతి సిర్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీధర్, మోసం శ్రీధర్, ఎన్‌డి తివారి, ఎల్లెంకి పోచాలు, వునుకొండ తిరుపతి తదితరులున్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఈ నెల 30న స్వేచ్ఛా పావురాలు పుస్తకావిష్కరణ

__మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:__

జిల్లాలోని బయ్యారం మండలానికి చెందిని ప్రముఖ సినీ గేయ



రచయిత కవి కొమిరె వెంకన్న (కె.వి.సాకీ) రచించిన స్వేచ్ఛా పావురాల కవిత పుస్తకావిష్కరణ ఈ నెల 30న జిల్లా కేంద్రంలోని పెరుమాళ్ల జగన్నాధం భవనంలో ప్రముఖ ప్రకృతి ప్రజాకవి జయరాజ్ చేతుల మీదుగా చేస్తున్నట్లు జమిలి ప్రజా సాంస్కృతిక వేదిక కన్వీనర్ లింగాల వెంకన్న శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందుకు సభకు సంబంధించిన గోడపత్రికలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సభకు ప్రొఫెసర్లు చింతకింది కాశీం, కోయి కోటేశ్వరరావు, సీతారాం, అరుణోదయ నాగన్న హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో బండ వెంకన్న, మండవరాజు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కార్తీక మాసం పూజలు

__మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:__

గత మూడు రోజుల నుండి ప్రారంభమైన కార్తీక మాసం సందర్భంగా



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజా సామాగ్రితో పూజలు చేసి కార్తీక మాసంలో భగవంతునికి నైవేద్యాలు సమర్పించడం వలన ఎంతో మేలు జరుగుతుందన్న నమ్మకంతో భక్తులు పూజలు చేశారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి

__మహబూబాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:__

ఈ నెల 31న దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని తొర్రూరు బస్టాండు, ఇందిరా గాంధీ సెంటర్లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి ప్రత్యేక ఏర్పాటుచేయాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వెన్నమల్ల వెంకటస్వామి, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నా సీతారాములు, లింగాల వీరభద్రం గౌడ్, తేజావత్ శంకర్ నాయక్, నరేష్, సంపంగి రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడోద్దు..అండగా నేనున్నా

పెద్దవంగర,అక్టోబర్ 28,ప్రభాతవార్త

అధైర్య పడోద్దు అండగా నేనున్నాంటూ ఎర్రబెల్లి చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతిమణీ ఎర్రబెల్లి ఉషాదయాకర్ మృతుల కుటుంబాలకు భరోసా నిచ్చారు.మండల కేంద్రంతోపాటు అవుతాపురం,ఉప్పరగూడెం గ్రామాలలోని గద్దల యాకయ్య,మేకల వెంకటయ్య, ఉప్పరి ఉపేంద్ర,చిలుక రవిలు ఇటీవల అనారోగ్యలతో మరణించగా వారి కుటుంబాలకు పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు.ఆమె వెంట మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ,మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్,వైస్ యంపిపి కల్పనరాజు యాదవ్,సర్పంచులు సల్దేండి మంజుల,జమున సమ్మయ్య, లక్ష్మీ,పటేల్నాయక్,నాయకులు సుధీర్బాబు, ముజీబుద్దీన్,శంకర్రావు,బానోతు సోమన్న నాయక్,కృష్ణమూర్తి,నీలం సోమయ్య,లింగల రమేష్, సోమనర్శ య్య,శరబోద్దిన్,చిలుక భీక్షపతి, రాము,సత్తయ్య,సుంకరి అంజయ్య,గద్దల వెంకన్న, బక్కమ్మ ,ఎల్లయ్య, వెంకటసోములు,చెరుకు యాకయ్య, అశోక్, వేణు,అనుధీప్ ,దయాకర్ ,సిద్దు,ప్రవీణ్,నితన్ తదితరులు పాల్గోన్నారు.



## అమరుల త్యాగాలను స్మరించుకుందాం

తొర్రూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త

భారతదేశంలో పేద సామాన్య, మధ్యతరగతి ప్రజలు సంతోషంగా సుఖంగా జీవించాలని తమ విలువైన ప్రాణాలను సైతం అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుందామని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా సబ్డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో అమరవీరుల సంస్మరణ సభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో వందల, వేలమంది ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. ఏ లక్ష్యం కోసం తమ విలువైన ప్రాణాలను బలిచ్చారో ఆ లక్ష్యం నేటికీ నెరవేరలేదని ఆ కర్తవ్యాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ దేశంలో సమసమాజం ఏర్పాటుతోనే అన్ని వర్గాల సమస్యలు పరిష్కారమవుతాయని, అందుకు నవంబర్ 1 నుండి 9 వరకు జరిగే సంస్మరణ సభలను గ్రామగ్రామాలలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లల వెంకయ్య, యాకయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

జనగామ, అక్టోబరు 28, ప్రభాతవార్త:

దేవరుప్పుల మండలంలోని కస్తూర్బా సంక్షేమ హాస్టల్లో జరిగిన ఫుడ్పాయిజన్ సంఘటన తెలంగాణలోని సంక్షేమ హాస్టళ్లలో తరుచూ జరుగుతున్న ఫుడ్పాయిజన్పై విచారణ జరిపించాలని డిమాండ్చేస్తూ శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు మాట్లాడుతూ దేవరుప్పుల మండలంలోని కస్తూర్బా గాంధీ హాస్టల్లో బల్లిపడ్డ అన్నం తినడం కారణంగా 15మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం జరిగింది. ఇలాంటి ఘటనలు తరుచూ సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లపై విచారణ ఎందుకు జరిపించడం లేదని ఏబీవీపీ శాఖ డిమాండ్చేస్తుందన్నారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యార్థులకు కనీస మౌళిక వసతులు లేక నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉప ఎన్నికల్లో వందలకోట్లు ఖర్చుచేస్తున్నా సీఎం కేసీఆర్ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకోసం ఒకరూపాయి కూడా ఎందుకు ఇంతవరకు ఖర్చు చేయలేదని ఏబీవీపీ జనగామ తరుపున ప్రశ్నిస్తున్నామన్నారు. సంక్షేమ హాస్టళలో జరుగుతున్న దుర్ఘటనలపై ఇప్పటికైనా విచారణ జరిపించి సంక్షేమ హాస్టళ్లకు మెరుగైన మౌళిక వసతులను కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద య, భోజనం అందించి పక్కాభవనాలు లేని హాస్టళ్లకు పక్కాభవనాలు నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో వేలమంది సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో కేసీఆర్ యొక్క ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్, పగిడిపల్లి కార్తిక్, రమేష్,ఉమేష్, నరేష్, కార్తిక్, సంతోష్, కరుణాకర్ పాల్గొన్నారు.



## డీఈఈగా బాధ్యతలు చేపట్టిన హుస్సేన్నాయక్

స్టేషన్ఘన్పూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:

స్టేషన్ఘన్పూర్ విద్యుత్శాఖ డివిజన్ కార్యాలయంలో డీఈఈ మాలోతు హుస్సేన్నాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు డీఈఈగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లుతున్న డీఈఈ ఎన్.సదానందం, నూతన బాధ్యతలు చేపట్టిన డీఈఈ హుస్సేన్నాయక్లను 327యూనియన్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు నీలం ఐలేష్. సిహెచ్.నరేందర్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా డీఈఈ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ తాను హన్మకొండ టౌన్లో 4సంవత్సరాలు డీఈఈగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రజలకు రైతులకు సేవచేయాలనే తలంపుతో బదిలీపై ఇక్కడకు రావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు, రైతులకు విద్యుత్సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానన్నారు. అదేవి ధంగా కస్టమర్లు ఆఫీసు చుట్టూ తిరగకుండా వారి సౌలభ్యంకొరకు కార్యాలయ ప్రాంగణంలో ఫిర్యాదుల బాక్స్ను ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. కావున వినియోగదారులు తమ సర్వీసు నెంబర్, ఫోన్నంబర్, చిరునామాను ఫిర్యాదుపత్రంలో తప్పకుండా రాయాలని తెలిపారు. తీవ్రతను బట్టి సమయం తీసుకుని సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర అధ్యక్ష, కార్యదర్శులు, జనగామ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సీనియర్నాయకులు, 327యూనియన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.





# తొర్రూరు వార్త

## పంటల సాగు విధానంలో మార్పు రావాలి

దంతాలపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

రైతులు పంటను సాగు చేసే సమయంలో ఒకే పంట సాగు చేయకుండా పలు రకాల పంటను సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద ముప్పారం, రామానుజాపురం గ్రామాలలో రైతులు సాగు చేసిన మిర్చి పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పంటలపై దృష్టి సారించి అధికలాభం పొందాలని, వ్యవసాయాధికారుల సూచనల మేరకు పంట సాగు విధానంలో మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు దీక్షిత్, సందీప్, కొమురయ్య, రాజేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు సర్వ సభ్య సమావేశం

చిన్నగూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త

నేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో సర్వ సభ్య సమావేశం జరగనున్నదని ఎంపీడీవో శ్యాంసుందర్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ హాజరవుతారని తెలిపారు. కావున ఈ సమావేశానికి సంబంధిత జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా సకాలంలో హాజరు కావాలని కోరారు.

## ఓపేన్ 10వ,ఇంటర్మీడియేట్కు ప్రవేశాల పొడగింపు

నెల్లికుదురు,అక్టోబర్ 28,ప్రభాతవార్త

తెలంగాణ ఓపేన్స్కూల్ దూరవిద్య విధానంలో చదువు మానేసిన వారు,వారి విద్యార్హతలు పెంపొందించుకోవడానికి అడ్మిషన్ పొందటానికిగాను అపరాధ రుసుముతో నవంబర్ 10వరకు గడువు పొడగించినట్లు ఓపేన్స్కూల్ కోఆర్డీనేటర్,ఉన్నత పాఠశాల ఎచ్ఎం ఖలీద్ ఆహ్మద్ తెలిపారు.ఈ అవకాశాన్ని ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు.పూర్తి వివరాల కోసం 9440929117,9701575225ను సంప్రదించాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

జఫర్గడ్,అక్టోబరు 28, ప్రభాతవార్త:

గ్రామాలలో తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కనీసం మద్దతు ధర అందించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్చేశారు. శుక్రవారం తహసీల్దార్కు తెలంగాణ రైతుసంఘం జనగామ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్కు అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్కు రూ.2040లు రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదని చెప్పారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం క్వింటాల్ ధాన్యానికి రూ.3వేలు ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా కేరళ ప్రభుత్వం రూ.800 ప్రకటించి క్వింటాల్ ధాన్యాన్ని రూ.2850లకు కొనుగోలు చేస్తుందన్నారు. కేరళ తరహాలో రాష్ట్రంలో ధాన్యం సేకరణ చేయాలని డిమాండ్చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే వానాకాలం వరిధాన్యం చేతికొచ్చింది, వరికోతకు మిషన్లు గంటకు 2800తీసుకుంటున్నారని, కోతమిషన్ల రేట్లు తగ్గించాలని డిమాండ్చేశారు. కోతమిషన్లు అందబాటులో లేనిచోట అధికార యంత్రాంగం అందుబాటులో ఉంచాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరిచి కొనుగోళ్లను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌తోటే రాష్ట్రంలో అభివృద్ధి

*గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రంలో కేవలం టిఆర్ఎస్ పార్టీ ద్వారానే సమగ్రాభివృద్ధి సాధ్యమని గూడూరు జెడ్పీటీసి సభ్యురాలు గుగులోతు సుచిత్రబాలునాయక్ అన్నారు. మండలంలో జిల్లా పరిషత్ నిధులతో చేపడుతున్న సిసి రోడ్ల పనులను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈమేరకు గూడూరు, వడ్డెరగూడెం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో జెడ్పీటీసి సుచిత్ర మాట్లాడుతూ గత పాలకుల కారణంగా అభివృద్ధిలో వెనకబాటుకు గురైన తెలంగాణ ప్రాంతం టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ నేతృత్వంలో నేడు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నదన్నారు. బంగారు తెలంగాణ లక్ష్యంగా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే దిశంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్‌దే గెలుపన్నారు. జెడ్పీ కోటా కింద మండలానికి రూ.25 లక్షలు మంజూరు కాగా గూడూరు, వడ్డెరగూడెం, గాజులగట్టు, కోబల్‌తండా, బ్రాహ్మణపల్లి గ్రామాలలో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే, ఎంపి, మంత్రి సహకారంతో మండలంలో మరిన్ని అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో గూడూరు ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, వల్లెపు శ్రీనివాస్, బెజ్జం రమేష్, ఒగ్గుల విజయ్, సంపంగి రాంచందర్, బత్తుల వెంకన్న పాల్గొనగా స్థానిక అర్చకుడు పురోహితరత్న నరేష్‌శాస్త్రి భూమిపూజ



# ప్రభుత్వ పాఠశాలకు టివి బహుకరణ

*గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

తన విధినిర్వహణలో భాగంగా విద్యాభివృద్ధికి సేవలందిస్తున్న ఓ ఉద్యోగి తమ కుటుంబ సభ్యుల సహకారంతో పాఠశాలల అవసరాలకు కూడా తనవంతు సాయం చేస్తున్నాడు. గూడూరు మండల విద్యా వనరుల కేంద్రంలో గూడూరు కాంప్లెక్స్ సిఆర్‌పిగా విధులు నిర్వహిస్తున్న కుందూరు శోభన్‌రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా తన సేవలందిస్తున్నాడు. ప్రభుత్వ పరంగానే కాకుండా తన వంతుగా విద్యార్థులకు ఏదో విధంగా ప్రయోజనం కలిగించాలనే భావనతో గూడూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో డిజిటల్ విద్యాబోధనకు అవసరమైన ఆండ్రాయిడ్ టివిని ఆయన అందజేసారు. హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్న అతని కూతురు అల్లం శ్రీలేఖ తన సహోద్యోగులతో కలిసి ఖరీదు చేసి ఇచ్చిన రూ.20వేల విలువగల ఆండ్రాయిడ్ టివిని శుక్రవారం శోభన్‌రెడ్డి పాఠశాల హెచ్‌ఎం స్వరూపకు అందజేసారు. పాఠశాలకు తనవంతు సాయంగా టివిని బహుకరించిన సిఆర్‌పి శోభన్‌రెడ్డి, అతని కూతురు శ్రీలేఖలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెపు స్వామి, జయశ్రీ, కల్పన, సంధ్యారాణి, శంకర్ పాల్గొన్నారు.



# నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

*గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

ప్రభుత్వం అమలు చేసిన 317 జిఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు సరైన న్యాయం చేయాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు సంక బద్రినారాయణ డిమాండ్ చేసారు. పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కాంపెయినింగ్‌లో భాగంగా శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన మూడు డిఎలను వెంటనే విడుదల చేయాలని, సాధ్యమైనంత త్వరలో ఉపా ధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరారు. పారిశుధ్య నిర్వహణ కొరకు పాఠశాలల్లో స్కావెంజర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఊక లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లు, నాయకులు బాలయ్య, రవిచంద్ర, కృష్ణమూర్తి, శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు.



# అట్రాసిటి పరిరక్షణ సమితి సిరిసిల్ల కో కన్వీనర్ గసికంటి అరుణ్‌కు సన్మానం

*రుద్రంగి, ప్రభాతవార్త :*

రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ అట్రాసిటీ పరిరక్షణ సమితి కోకన్వీనర్‌గా ఇటీవల ఎన్నికైన గసికంటి అరుణ్ కుమార్‌ను జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు దుబ్బాక గంగాధర్ శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం అరుణ్ మాట్లాడుతూ తనను సన్మానించిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో జాతీయ అట్రాసిటి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మండల, గ్రామ కమిటీలు వేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ యాక్ట్‌పై అవగాహన కల్పించడంతో పాటు వారి కోసం అహర్నిశలు పనిచేస్తానన్నారు. ఎస్సీ, ఎస్టీలపై భారీ కుట్ర జరుగుతోందని, ఎస్సీ, ఎస్టీలను వేరుచేసి రిజర్వేషన్లను అట్రాసిటీ యాక్ట్‌ను తొలగించాలని అగ్ర వర్ణాలు కుట్ర పన్నుతున్నారన్నారు. ఎస్సీ ఎస్టీలు ఐక్యం అయ్యే సమయం దగ్గరపడిందన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సంతోష్, రాచకొండ అశోక్, తర్రె ఆనందం, చెటపెల్లి నితిన్ పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్ పంపిణీ చేశారు. మండలంలో 8 మందికి చెక్కులను అందజేశారు. అలాగే రామన్నపేట గ్రామానికి చెందిన పోతరాజు లచ్చయ్య గత మూడు సంవత్సరాల క్రితం పిడుగుపాటుతో మృతిచెందగా ఆరు లక్షల రూపాయలు విలువగల చెక్కును మృతుని భార్య అమృతకు అందజేశారు. జాతీయ విపత్తుల నిధుల నుండి ఆరు లక్షల రూపాయలు చెక్కు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీణివాస్, తహసీల్దార్ మజీద్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు పొన్నాల శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ గోపాల్, సర్పంచ్‌లు దుమ్మ ఆనంద్, లక్ష్మీనారాయణ, కరుణాకర్, గంగాదర్, ఎంపిటిసి సభ్యులు దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు బైరగోని రమేష్, నరేష్, ఏనుగుల శ్రీనివాస్, పోతరాజు నాగేష్, మొగిలి రవి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# కొనసాగుతున్న కార్తీక మాస పూజలు

*గూడూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



పవిత్ర కార్తీక మాసోత్సవ వేడుకలు గూడూరులోని సనాతన శివాలయంలో కొనసాగుతున్నాయి. కార్తీక మాస ఆరంభం రోజు ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభానికి ఆకాశదీపావిష్కరణ చేపట్టగా ప్రతి నిత్యం ఈ కార్యక్రమాన్ని భక్తులు కొనసాగిస్తున్నారు. అదేవిధంగా ఆలయంలోని శివ లింగం వద్ద, ఏకశిలపై వెలసిన పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలకు కూడా నిత్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం శివలింగానికి నాగదేవత విగ్రహాన్ని అలంకరించి బంతి పూలు, పాలతో అభిషేకాలు నిర్వహించారు. మహబూబాబాద్‌కు చెందిన భక్తుడు గోగుల శంకర్ అతని తండ్రి జ్ఞాపకార్థం ఆలయానికి జేగంటను బహుకరించారు. ఈమేరకు శుక్రవారం ఆలయ కమిటి ప్రతినిధులు, అర్చకులకు ఈ జేగంటను అందజేసారు. కార్యక్రమంలో గాదె సాగర్, బీరం సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:*

మండలంలోని సముద్రాల గ్రామంలో బాలవికాస వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను సర్పంచ్ గుండెనర్సయ్య, బాలవికాస కోఆర్డినేటర్ బాలమోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల సౌకర్యార్థం అడుగగానే వాటర్‌ప్లాంటు ఏర్పాటు చేసిన బాలవికాస వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. కోఆర్డినేటర్ బాలమోహన్‌రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వాలు ఎక్కువగా చేయాలని, సెప్టెంబరు 5లోపు సభ్యత్వం తీసుకున్నవారికి 300రూపాయలు మాత్రమేనని ఆ తరువాత సభ్యత్వం తీసుకున్న వారు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరు రోజుకు ఐదులీటర్ల నీటిని తాగాలని అలా తాగితేనే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కేవలం రూ.3లకే 20లీటర్ల తాగునీరు అందించడం జరుగుతుందని, ప్రతీ కుటుంబం ప్రతీ రోజు 50లీటర్ల తాగునీరు ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పడిశాల సుగుణ వెంకటేశ్, ఉపసర్పంచ్ ఇమ్మడి ప్రసాద్, వార్డుసభ్యులు, బాలవికాస బాధ్యులు బాల సుందర్, గుండేటి బాబు, మురళి, జాఫర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పోడు భూముల సర్వే పారదర్శకంగా జరగాలి

## దళారులను ఆశ్రయించవద్దు... జిల్లా కలెక్టర్ గోపి

## మా భూములకు పత్రాలు ఇవ్వండని కలెక్టర్ కాళ్ల మీద పడిన మహిళా

## న్యాయం చేస్తామని హామి ఇచ్చిన కలెక్టర్

**నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కాలంగా పోడు భూములను సాగు చేస్తున్నా గిరిజన గిరిజనేతరులకు సంబందించిన పోడు భూముల సర్వే సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి ఆదేశించారు. మండలంలోని కొండాపూర్ శివారు, గోవిందాపూర్ శివారు, లైన్ తండా గ్రామాలలో ఫారెస్టు అధికారులు చేస్తున్న పోడు భూముల సర్వే తీరును శుక్రవారం కలెక్టర్ గోపి పరిశీలించారు. అనంతరం పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులతో కలిసి పంట పొలాల వెంబడి కాలి నడకతో పరిశీలించారు. అనంతరం పోడు భూములకు సంబందించిన విషయాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గిరిజన గిరజనేతర రైతులకు పట్టాలు అందించే దిశగా ముందుకు సాగుతుందని దీని కోసం సర్వే నిర్వహిస్తున్నామని ఈ సర్వేకు రైతులు సహకరించాలని ఆయన సూచించారు. గత పది రోజుల నుండి సర్వే కొనసాగుతుందని ఈ సర్వే వేగవంతం చేసి నిర్దేశ గడువు తేది లోగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రోజువారి పూర్తి చేసే సర్వే తీరును ఆన్‌లైన్‌లో పరిశీలించడం జరుగుతుందన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఎవరు అధైర్యపడవద్దని ఆయన రైతులకు భరోసా కల్పించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి దళారులను ఆశ్రయించవద్దని ఆయన రైతులకు సూచించారు. ఎర్రాయిచెరువుతండాకు చెందిన గుగులోతు పూలమ్మ తమకు గోవిందాపూర్ శివారులో మూడు ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపడంతో పాటు ఇటీవల తన భర్త అనారోగ్యంతో మృతిచెందాడని ఆ భూమి జీవనాధారంగా ఉందని ఈ భూమిని ఫారెస్ట్ ల్యాండ్ అని అటవీశాఖాధికారులు సర్వే చేయకుండా అడ్డు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టర్ కాళ్లపై పడింది. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ సంబందిత అధికారులతో వెంటనే సర్వే చేయించాలని ఆదేశించి బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామి ఇచ్చారు. సర్వేలో పాతవారు ఎవరైనా ఉంటే వారికి ఇబ్బందికరంగా ఉన్నట్లయితే మరోమారు విచారణ చేపట్టి అర్హులైన వారందరికి హక్కు పత్రాలు అందేవిధంగా చూస్తామని ఆయన హామి ఇచ్చారు. వీరి వెంట జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సాహితి మిత్ర స్థానిక తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆర్ఐ రాజేంద్రప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, ఫారెస్ట్ బీట్ అధికారులు, సర్పంచ్‌లు కరివేదుల వెంకటరెడ్డి, గూబ తిరుపతమ్మ రాజు, ఎఫ్ఆర్‌సి చైర్మన్లు, సభ్యులు, ఆయా గ్రామాల పోడు రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# నవంబర్ 15 నుండి కళా ఉత్సవాలు

**భూపాలపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో నవంబర్ 15 నుండి 17 వరకు కళా ఉత్సవాలను నిర్వహించటం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాజేందర్, కో ఆర్డినేటర్ కే లక్ష్మణ్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటన తెలిపారు. నవంబర్ 15 నుండి 17 వరకు కళా ఉత్సవాలు 2022 మండల విద్యాధికారులు నిర్వహించి గెలుపొందిన కళాకారుల వివరాలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. కళా ఉత్సవాల్లో గాత్ర సంగీతం (శాస్త్రీయ), గాత్ర సంగీతం (సాంప్రదాయ జానపద), వాయిద్య సంగీతం (పెర్కసివ్), వాయిద్య సంగీతం (శ్రావ్యమైన), నృత్యం (శాస్త్రీయ), నృత్యం (జానపద), దృశ్యకళలు (2డైమెన్షనల్), దృశ్యకళలు (3డైమెన్షనల్), దేశీయ బొమ్మలు, ఆటలు, నాటకం (సోలో నటన)లో 9,10,11,12 తరగతి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొనుటకు అర్హత ఉంటారని, గత సంవత్సరం గెలుపొందిన విద్యార్థులు పాల్గొనరాదని, ఒక విద్యార్థి ఒక అంశంలో పాల్గొనాలని, ప్రతి అంశంలో ఒక బాలుడు, ఒక బాలిక వేరువేరుగా పాల్గొనవచ్చని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన బాలబాలికలకు జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ఆవరణలో నవంబర్ 22 నుండి 24 వరకు పోటీలు నిర్వహించటం జరుగుతుందని డీఈఓ రాజేందర్ వివరించారు.

# ఏరియా స్టోర్స్‌ను పరిశీలించిన కార్పోరేట్ జీఎం



**భూపాలపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

సింగరేణి కార్పోరేట్ జీఎం స్టోర్స్ పీసీహెచ్ బాసానిరెడ్డి శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని స్టోర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టోర్స్ జీఎం వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రక్షణకు సంబందించిన సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను తప్పకుండా పాటించాలని, తద్వారా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం జీఎం ఆఫీస్‌లో నిర్వహించిన సమీక్షకు ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ప్రాజెక్టు ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు, ఫిట్ ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, ఏజిఎం రామలింగం, డిజిఎం సిహెచ్ రవీందర్, విశ్వనాథ్, రమేష్‌బాబు, రామక్రిష్ణారెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## పాఠశాల అభివృద్ధి పనులు

# వేగవంతంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తయిన పాఠశాలలను సందర్శించి పరిశీలిస్తామన్నారు. 30లక్షల లోపు అభివృద్ధి పనులు చేపట్టిన 131పాఠశాలల్లో 48పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి కాగా 83వివిధ అభివృద్ధి దశలో ఉన్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో మరో 20పాఠశాలలు లక్ష్యంగా పెట్టుకుని వారంలో పూర్తి చేయాలన్నారు. 30లక్షల నుంచి 50లక్షల లోపు చేపడుతున్న ఆరు పాఠశాలల పనులను సమీక్షించారు. అలాగే 50లక్షలపై చేపడుతున్న ఎనిమిది పనులను కూడా త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, విద్యాశాఖ అధికారి కె.రాము, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి చంద్రశేఖర్, రోడ్లు భవనాలు ఇంజనీరింగ్ అధికారి హుస్సేన్, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారి ప్రవీణ్, మంగీలాల్, ఈడీఎం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ నవీకరణ తప్పనిసరి

## కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య



**ములుగు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :**

2015 సంవత్సరం కన్నా ముందు ఆధార్ పొందిన వారు కార్డు నవీకరణ తప్పని సరిగా చేసుకోవాలని కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ చాంబర్‌లో ఆధార్ నవీకరణ అవగాహన ఫ్లెక్సీలను శుక్రవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకానికైనా, ఉద్యోగ దరఖాస్తు, ప్రభుత్వ పథకాలు అమలు, లబ్దిదారులు ఎంపిక, బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, కులం, ఆదాయం, స్థానికత ధృవీకరణ పత్రాలు, ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌లకు, సిమ్ కార్డులు, రేషన్ కార్డులకు, స్కాలర్‌షిప్‌లు పొందడానికి ఆధార్ కార్డు తప్పని సరిగా కావాలని అన్నారు. ప్రతి ఒక్కరు యుఐడిఏఐ ఆదేశాల మేరకు అన్ని ఆధార్ నమోదు కేంద్రాలలో కేటాయించిన రుసుముతో సేవలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ విజయ భాస్కర్, డిపిఆర్ఓ రఫిక్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్, సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులకు పెరిగిన వేతనాలు

| | | |
|---|---|---|
| ఈ-1 | 16,400-40,500 | 40,000-1,40,000 |
| ఈ-2 | 20,600-46,500 | 50,000-1,60,000 |
| ఈ-3 | 24,900-50,500 | 60,000-1,80,000 |
| ఈ-4 | 29,100-54,500 | 70,000-2,00,000 |
| ఈ-5 | 32,900-58,000 | 80,000-2,20,000 |
| ఈ-6 | 36,600-62,000 | 90,000-2,40,000 |
| ఈ-7 | 43,200-66,000 | 1,00,000-2,60,000 |
| ఈ-8 | 51,300-73,000 | 1,20,000-2,80,000 |
| ఈ-9 | 62,000-75,000 | 1,50,000-3,00,000 |
| డైరెక్టర్(షె-బీ) | 65,000-75,000 | 1,60,000-2,90,000 |
| సీఎండీ(షె-బీ) | 75,000-90,000 | 1,80,000-3,20,000 |
| డైరెక్టర్(షె-ఏ) | 75,000-1,00,000 | 1,80,000-3,40,000 |
| సీఎండీ(షె-ఏ) | 80,000-1,25,000 | 2,00,000-3,70,000 |

**భూపాలపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

కోలిండియా యాజమాన్యం ఈ ఏడాది ఆగస్టు 8న జారీ చేసిన అమలు ఉత్తర్వుల ఆధారంగా సింగరేణిలో పని చేస్తున్న అధికారులకు వేతన సవరణ అమలు కానున్నాయి. 15 శాతం ఫిట్‌మెంట్ బెన్‌ఫిట్, మూడు శాతం వార్షిక ఇంక్రిమెంట్ రేటుతో వేతన పెరుగుదల అమలు కానున్నది. ఈ నెల నుంచే సవరించిన వేతనాలు 7.3 శాతం డీఏతో అమల్లోకి రానున్నాయి. ఇంటి అద్దె అలవెన్సు ఐదు లక్షల లోపు జనాభాలో ఉన్న ప్రాంతాల్లో మూల వేతనంపై 8 శాతం, ఐదు నుంచి 50 లక్షల లోపు జనాభా ఉంటే 16 శాతం, అంతకన్నా ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో 24 శాతం చొప్పున లభిస్తుంది. ఐడీఏ రేటు 25 శాతం దాటితే ఇంటి అద్దె అలవెన్స్ వరుసగా 9,18,27 శాతానికి పెరుగుతుంది. 50 శాతం దాటిన తర్వాత ఇది 10,20,30 శాతం చెల్లిస్తారు. వేతన పెరుగుదల రూపాయల్లో ఈ విధంగా ఉంది. పెరిగిన వేతనాలకు అదనంగా 35 శాతం మేరకు పెర్క్‌ల రూపంలో చెల్లిస్తారు. వైద్యాధికారులకు 20 శాతం నాన్ ప్రాక్టిసింగ్ అలవెన్సు, గనుల్లో పని చేసే అధికారులకు పని ఆధారిత డ్యూటీ అలవెన్సు 12 శాతం అదనంగా చెల్లించనున్నారు.